అనుమతి లేని ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలకై డిమాండ్ 3

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

నిధుల కొరత... వెక్కిరిస్తున్న పంచాయితీ పాలన


➤ మిగతా 4వ పేజిలో..


సూర్యాపేట | మంగళవారం | 25-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 121 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## వికసిత్ భారత్ లక్ష్యంగా

# ముందుకు సాగుతాం

- గత పదేళ్ల అనుభవం..సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ
- 140కోట్ల ప్రజల ఆకాంక్షలు గుర్తెరిగి పనిచేస్తా
- రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగిస్తా
- విపక్షాలు కూడా ప్రజల పక్షాన బలంగా నిలబడాలి
- పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు




న్యూఢిల్లీ,జూన్ 24( ( నిజం చెపుతాం న్యూస్ )

వికసిత్ భారత్ సంకల్పం, కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తమ పదేళ్ల పాలనానుభవం, కొత్త సభ్యుల ఆకాంక్షలు, దేశ ప్రజల ఆశల మేరకు ముందుకు సాగుతామని అన్నారు. మరింత కఠిన శ్రమతో దేశానికి సేవచేస్తానని మోడీ ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం అయిన సందర్భం గా మోడీ మీడియాతో మాట్లాడారు. లోక్ సభ సభ్యులకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. ఇది చాలా పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. 140 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరస్తామని, సామాన్య ప్రజల కలలు సాకారం చేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మూడోసారి సేవచేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారని, సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని మోడీ వివరించారు. ప్రజలు మా విధానాలను విశ్వసించారని, సరికొత్త విశ్వాసంతో కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నామని, రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నామని, రేపటితో అత్యయిక పరిస్థితి

➤ మిగతా 2వ పేజిలో..



## లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

- కార్యాక్రమాలు ప్రారంభించిన ప్రోటెమ్ స్పీకర్ భర్తహరి
- కొత్త పార్లమెంట్ భవనంలో సభ్యుల ప్రమాణం
- తొలుత ప్రమాణం చేసిన ప్రధాని మోదీ
- తదుపరి మంత్రులు రాజ్‌నాథ్,అమిత్ షా, గడ్కరీ, శివరాజ్ ప్రమాణాలు
- రాహుల్ వయనాడ్‌కు రాజీనామాను స్పీకర్ ఆమోదించినట్లు ప్రకటన

న్యూఢిల్లీ,జూన్ 24 (( నిజం చెపుతాం న్యూస్ )

18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్.. కార్యక్రమాలను ప్రారంభించారు. సభ్యులు రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలన సభ్యుల జాబితాను లోక్‌సభ సెక్రటరీ సభ ముందుంచారు. అలాగే రాహుల్ గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అనంతరం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు భర్తృహరితో రాష్ట్రపతిభవన్‌లో ప్రొటెం స్పీకర్‌గా రాష్ట్రపతి ముర్మ ప్రమాణం చేయించారు. లోక్‌సభాపక్ష నేతగా ప్రధాని మోదీ తొలుత ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన పోడియం వద్దకు రాగానే ఎన్డీయే కూటమి సభ్యులంతా మోదీ, మోదీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నామినేటెడ్ ప్యానల్ స్పీకర్లు ప్రమాణం చేశారు. అయితే విపక్ష ఎంపిలు కొందరు ఇందుకు ముందుకు రాలేదు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులతో ప్రొటెం స్పీకర్ లోక్‌సభ సభ్యులుగా

➤ మిగతా 2వ పేజిలో..

## హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

- మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ
- డిసెంబర్ 10లోపు పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళిక
- ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు..కొత్తగా టైటిల్ డీడ్‌లు
- జూలై నుంచి పెంచిన పెన్షన్ అమలు
- గంజాయి నిర్మూలనకు హోంమత్రితో కమిటీ
- ఎపి కేబినేట్ సమావేశంలో

**కీలక నిర్ణయాలు**

- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతి,జూన్24( ( నిజం చెపుతాం న్యూస్ )

దాదాపు మూడున్నర గంటల పాటు కొనసాగిన ఎపి కేబినేట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

➤ మిగతా 2వ పేజిలో..



# జగన్ రాచరికపు పోకడలు

- సిఎంగా అసాధారణ భద్రత
- ప్లాలెస్‌ల వద్ద భారీగా సెక్యూరిటీ
- ప్రజల సొమ్ముతో భారీగీ రక్షణ వ్యవస్థ
- ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న అక్రమాలు

అమరావతి,జూన్24(( నిజం చెపుతాం న్యూస్ )

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్.. గతంలో అధికారంలో ఉండగా ఆయన తన భద్రత కోసం తీసుకున్న చర్యలపై ప్రస్తుతం సర్వత్ర ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఓ ముఖ్యమంత్రిగా ఆయన అసాధారణ రీతిలో తన భద్రత కోసం చర్యలు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రముఖులను మించిన సెక్యూరిటీని సీఎంగా వైయస్ జగన్ తన కోసం ఏర్పాటు చేసుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వైయస్ జగన్‌కు కళు చెదిరే ప్యాలెస్‌లున్నాయి. వాటి వద్ద వందలాది మందితో భద్రతా వలయంగా ఏర్పాటు చేసుకున్నారు. అలాగే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ పేరుతో దేశంలో మారే ఇతర ముఖ్యమంత్రికి లేని స్థాయిలో వ్యక్తిగత భద్రతా సిబ్బందిని సైతం ఆయన నియమించుకున్నారు. దేశం, రాష్ట్రంలో ఉన్నప్పుడే కాదు.. విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు సైతం తనకు భద్రత కల్పించేలా సీఎం జగన్ అసాధారణ రీతిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. ప్యాలస్‌ల వద్ద 986 మందితో నిరంతర భద్రత ఏర్పాటు చేసుకున్నారు. ఆ క్రమంలో తాడేపల్లి ప్యాలస్ వద్ద స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ నుంచి 379 మంది, ఇతర విభాగాల నుంచి 439 మందితోపాటు అలైడ్ విధుల

➤ మిగతా 2వ పేజిలో..

## తెలుగులో ప్రమాణం చేసిన తెలుగు ఎంపిలు

**కన్నడంలో కుమారస్వామి, ఒకియాలో ధర్మేంద్రలు ప్రమాణం**

న్యూఢిల్లీ,జూన్ 24 ( నిజం చెపుతాం న్యూస్ )

కొందరు మంత్రులు తమ మాతృభాషలో ఎంపిలుగా ప్రమాణం చేశారు. కర్నాకట మాజీ సిఎం, కేంద్రమంత్రి హెచ్‌డి కుమారస్వామి కన్నడంలో ప్రమాణం చేశారు. తరవాత మరో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒరియాలో ప్రమాణం చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..

# రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సిఎం రేవంత్ భేటీ





- రోణ బూముల బదలాయింపులపై చర్చ
- ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సహకరించాలి
- వరంగల్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు వినతి
- మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ భేటీ

న్యూఢిల్లీ,జూన్24((( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఆ పర్యటనలో భాగంగా ఆయన వివిధ కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను సీఎం కలిసి.. వారికి పలు విజ్ఞప్తులను చేస్తున్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను సోమవారం సాయంత్రం కలిశారు. అలాగే మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలసి పలు అంశాలపై వినతిపత్రం అందచేశారు. హైదరాబాద్ నగరంలో తరచూ తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యల గురించి

➤ మిగతా 2వ పేజిలో..

## కేరళంగా మారనున్న కేరళ

- ఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ
- కేంద్రానికి తీర్మానం పంపిన తరవాత మార్పు

తిరువనంతపురం,జూన్24 నిజం చెపుతాం న్యూస్ )

కేరళ రాష్ట్రం పేరు మారుతోంది. కేరళ పేరును కేరళంగా మార్చే సవరణ బిల్లుకు కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇక కేంద్రం ఆమోదించడమే ఆలస్యం.. కేరళ పేరు కేరళంగా మారుతుంది. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళం గా మార్చాలని చిన్నచిన్న సవరణలతో సోమవారం కేరళ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. గతంలో ఈ బిల్లును కేంద్రానికి పంపగా దిద్దుబాట్లను ఎత్తి చూపుతూ తిరిగి పంపించింది. అయితే కేరళ అసెంబ్లీ కొత్త తీర్మానాన్ని ఆమోదించింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో రాష్ట్రాన్ని అధికారికంగా కేరళం గా మార్చడానికి 2023 ఆగస్టు 9న కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మాణం చేసింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని తీర్మానంలో కేంద్రాన్ని కోరింది. అదేవిధంగా ఎనిమిదో షెడ్యూల్‌లోని అన్ని భాషల్లో పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

# రక్షణ గోడలు లేని బ్రిడ్జి సీసీ రోడ్డు కుంగి లోత్తైన గుంత

➤ మిగతా42వ పేజిలో..

# వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

➢ మొదటి పేజీ తరువాయి



50 ఏళ్లు పూర్తివుతుందని, అత్యయిక పరిస్థితి ఒక మచ్చ అని, 50 ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదని మోడీ తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఇప్పటికే పార్లమెంట్ భవనానికి చేరుకున్నారు. ఇక వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న నరేంద్ర మోదీ కూడా పార్లమెంట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. 'ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల పక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ పక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ తెలిపారు. ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు. 50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. ఉదయం పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్వాగతం పలికారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత తొలిసారిగా లోక్‌సభ ఎంపీల ప్రమాణస్వీకారం మన కొత్త పార్లమెంట్ భవనంలో జరగనుంది. ఈ శుభ సమయాన కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు తెలియజేస్తున్నా. ప్రజలు మా విధానాలను విశ్వసించారు. దేశానికి మూడోసారి సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారు. సరికొత్త విశ్వాసంతో నేడు కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నాం. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాం. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలకు చురకలంటించారు. ఈ దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా. డ్రామాలు, ఆటంకాలను ప్రజలు కోరుకోవట్లేదు. నినాదాలు ఆశించట్లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విపక్షాలు కూడా సహకరించాలని ప్రధాని హితవు పలికారు.

# జగన్ రాచరికపు పోకడలు

➢ మొదటి పేజీ తరువాయి

కోసం మరో 116 మందితో కలిపి మొత్తంగా 934 మందితో సీఎంగా వైయస్ జగన్.. తన భద్రత కోసం సిబ్బందిని కేటాయించుకున్నారు. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్ ప్యాలస్ వద్ద 9 మంది, ఇడుపులపాయలోని ప్యాలస్ వద్ద 33 మంది, పులివెందుల్లోని తన నివాసం వద్ద 10 మందితో పోలీసు భద్రతను వైయస్ జగన్ ఏర్పాటు చేసుకున్నారు. ఇక ముఖ్యమంత్రి నివాసం, క్యాంప్ కార్యాలయమున్న తాడేపల్లి ప్యాలస్ పరిసరాల్లో కనీవిని ఎరుగని రీతిలో.. అంటే 48 చెక్ పోస్టులు, అవుట్ పోస్టులు, పోలీస్ పికెట్లు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇక 439 మందితో ప్యాలస్ నలుమూలల అడుగుకో పోలీస్ పోస్ట్, చెక్ పోస్ట్, బూమ్ బారియర్లతో నాటి సీఎం వైయస్ జగన్ తన భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఏకంగా 15 కంపెనీలు, 2 బెటాలియన్లకు సరితూగే సిబ్బందితో భద్రత ఏర్పాటు చేసుకున్నారు. క్టోపస్ కమాండోస్‌తో తనకు ప్యాలస్‌కు సీఎం వైయస్ జగన్ భద్రత కల్పించుకున్నారు. బూమ్ బారియర్స్, టైర్ కిల్లర్స్, బొల్లార్డ్స్, రెట్రాక్టబుల్ గేట్స్ సైతం ప్రత్యేకంగా ఏర్పాటు చేయించుకున్నారు. సీఎంగా వైయస్ జగన్.. తన భద్రత కోసం 24 గంటలూ అందుబాటులో ఉండేలా తాడేపల్లి ప్యాలెస్ సమీపంలోని నివాసాలపై డ్రోన్లతో పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే నివాస ప్రాంతాల్లో డ్రోన్లు ఎగరవేయకూడదు అనే నిబంధనలు సైతం ఈ సందర్భంగా తుంగలోకి తొక్కారు. 30 అడుగుల ఎత్తున ఐరన్ వాల్ ఏర్పాటు చేసుకున్న తాడేపల్లి ప్యాలస్‌కు ఇద్దరు డిఎస్పీలు, ఒక అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులతో నిరంతరం భద్రతా పర్యవేక్షణ నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. తనకి, తన కుటుంబ సభ్యులకు ప్రాక్సిమిటీ సెక్యూరిటీ కోసం ప్రత్యేకంగా 379 మందితో ప్రత్యేక బృందాన్ని సీఎం వైయస్ జగన్ ఏర్పాటు చేసుకున్నారు. ఇక ఎన్నికల్లో అధికారాన్ని కూటమికి కట్టబెట్టారు. దీంతో వైయస్ జగన్ మాజీ ముఖ్యమంత్రి అయినా తర్వాత కూడా.. ఆయన కాన్వాయ్‌లో కానీ, వ్యక్తిగత భద్రతా సిబ్బందిలో కానీ ఈ కూటమి ప్రభుత్వం మార్పు చేయక పోవడం గమనార్హం.

# హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

➢ మొదటి పేజీ తరువాయి

హెల్త్ వర్సిటీకి తిరిగి ఎన్టీర్ పేరును పునరుద్ధరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే సిఎంగా చంద్రబాబు సంతకం పెట్టిన పలు అంశాలకు కూడా కేబినేట్ ఆమోదించింది. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సీఎం చేసిన ఐదు సంతకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించాలని నిర్ణయించింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, ఏప్రిల్ నుంచి పింఛను రూ.4వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డీఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారు. డీఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు క్యాబినెట్ ముందుంచారు. జులై ఒకటి నుంచి పక్రియను ప్రారంభించి డిసెంబర్ 10లోపు 16,347 పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళికను రూపొందించారు. పింఛన్ల పెంపు అంశంపైనా మంత్రివర్గంలో కీలకంగా చర్చించారు. దీని కింద ఇచ్చే మొత్తం రూ.3వేల నుంచి రూ.4లకు పెంచే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. జులై 1 నుంచి పెంచిన పింఛన్లను ఇంటి వద్దే అందజేయాలని నిర్ణయించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడునెలలకు కలిపి వచ్చే నెలలో ఒక్కొక్కరికి రూ.7వేల పింఛను అందనుంది. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది లబ్ధిదారులకు ఈ మొత్తాలను పంపిణీ చేయనున్నారు. గంజాయి నివారణకు హోంమంత్రి అనిత సారథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. హోం, రెవెన్యూ, హెల్త్, గిరిజన శాఖ మంత్రులతో ఉప సంఘం ఏర్పాటు చేయనున్నారు. గంజాయి నియంత్రణపై మంత్రుల కమిటీలో సభ్యుడిగా మంత్రి నారా లోకేశ్ ఉండనున్నారు. 6 శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేయాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం, మద్యం, ఆర్థిక అంశాలతో పాటు శాంతిభద్రతల అంశంపైనా శ్వేతపత్రాలు విడుదల చేయాలని నిర్ణయించారు. క్యాబినెట్ భేటీ అనంతరం రాజకీయ అంశాలపై మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసారు. ఇకపోతే కేబినేట్ భేటీ వివరాలను మంత్రి పార్థసారథి వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను దగా చేసిందని మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ పేరిట అన్ని స్కూళ్లలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి క్యాబినెట్ ఆమోదించిందని వెల్లడించారు. క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. ఎన్నికల ముందు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు తీరని నష్టం చేసింది. టెట్ పరీక్షను ప్రతి ఆర్నెళ్లకోసారి నిర్వహించాల్సి ఉండగా.. అలా చేయకపోవడం వల్ల వేలాది మంది నిరుద్యోగులు నష్టపోయారు. టెట్‌లో తమ మార్కులు ఇంప్రూవ్ చేసుకొనే అవకాశం కోల్పోయారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సీఎం ఆదేశించారని వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం చూస్తే చాలు.. గత ప్రభుత్వ పాలన ఏంటో తెలుస్తుంది. కేంద్రం చెప్పిన దానికి రాష్ట్రం అమలు చేసిన దానికీ అసలు పొంతన లేదు. భాజపా పాలిత రాష్ట్రం ఏ ఒక్కటీ ఈ చట్టాన్ని అమలు చేయలేదు. ఈ చట్టం వల్ల సన్న, చిన్నకారు రైతులు సమస్యలు ఎదుర్కొన్నారు. వివాదాలు వస్తే అప్పిలేట్ అథారిటీ ఎవరో చెప్పలేదు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంలో నేరుగా హైకోర్టుకే జ్యురిస్‌డిక్షన్ ఇచ్చారు. పేద రైతు ఎవరైనా ఖర్చులు భరించి హైకోర్టుకు వెళ్లగలరా? ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. రైతులందరికీ ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇస్తాం అని అన్నారు. పింఛను పెంచిన మొత్తాన్ని రూ.4 వేలు జులై 1 నుంచి ఇస్తాం. పింఛను పెంపు వల్ల 65 లక్షల మందికి లబ్ధి జరుగుతోంది. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేస్తాం. కొన్ని రకాల వ్యాధి బాధితులకు రూ.10వేలు పింఛను ఇస్తాం. స్కిల్ డెవలప్‌మెంట్‌కు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. వ్యవసాయ రంగంలోనూ స్కిల్ డెవలప్‌మెంట్ అమలు చేస్తాం. గంజాయి నియంత్రణకు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయగా.. ఈ కమిటీలో సభ్యులుగా హోం, విద్య, ఎక్సైజ్, గిరిజనశాఖ మంత్రులు ఉంటారు. గంజాయి సమస్యను అరికట్టేందుకు కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో గంజాయి అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకున్నాం. కమిటీ ఇచ్చిన సూచనల మేరకు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పేదవాడికి నాణ్యమైన భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్లను మళ్లీ ప్రారంభిస్తున్నాం. మొదట 183 అన్న క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభిస్తాం.. త్వరలో మరో 20 అన్న క్యాంటీన్లను తెరుస్తాం. వైఎస్ఆర్ ఆరోగ్య వర్సిటీ పేరును ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీగా మార్చాం. వర్సిటీ పేరు మార్పు వల్ల వైద్యులు అనేక ఇబ్బందులు పడ్డారు. దీంతో వైద్యులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు ఆ పేరును మార్పు చేశాం. రాష్ట్రంలో నైపుణ్య గణన కార్యక్రమానికి, రాష్ట్ర ఏజీగా దమ్మాలపాటి శ్రీనివాస్‌ను నియమిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి వివరించారు.

## లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

➢ మొదటి పేజీ తరువాయి

ప్రమాణం చేయించారు. మంత్రుల్లో తొలుత రాజ్‌నాథ్ సింగ్ తరవాత అమిత్ షా, గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు వరుసగా ప్రమాణం చేశారు. తొలిరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారితో మంగళవారం ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ కూడా ప్రారంభం కానుంది. అదే రోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించ నున్నారు. విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు సముదాయంలోని పాత భవనం వద్ద కలుసుకుని, అక్కడి నుంచి నూతన భవనం వరకు ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకు మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరు ప్రతులను చేతపట్టుకుని కొంతసేపు నిరసన చేపట్టారు. అనంతరం వీరంతా ఒకేసారి లోక్‌సభకు వెళ్లారు. సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ రాహుల్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం వయనాడ్‌ను వదులకుని రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని ఆయన నిర్ణయించుకున్నారు.

## రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సిఎం రేవంత్ భేటీ

➢ మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి రాజ్ నాథ్ సింగ్ వద్ద ప్రస్తావించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో అన్ని భూములు రక్షణ శాఖ పరిధిలో ఉండడంతో అక్కడి రోడ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేకపోతోందని చెప్పారు. రక్షణ భూముల విషయంలో కేంద్రం ఆలోచించాలని వివరించారు. అలాగే, వరంగల్ లో ఒక సైనిక్ స్కూల్ ఏర్పాటు సహా ఇతర అంశాలను కూడా రాజ్‌నాథ్ సింగ్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం కూడా ఇచ్చారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, ఫ్లై ఓవర్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ భూములు తమకు అవసరమని, ఆర్‌సీఐ రాష్ట్ర ప్రభుత్వ భూములు వినియోగించుకుంటున్నందున రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు తమకు అప్పగించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి అంగీకరించాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజజప్తి చేశారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు. హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారిం చేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. రాష్ట్రంలో స్కై వేల నిర్మాణం, రక్షణ శాఖ భూముల బదలాయింపులపై రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించారు.

వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణపరంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసినందున అనుమతులు పునరుద్ధరించాలని లేదా తాజాగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ తో పాటుగా కొత్తగా ఎన్నికైన లోక్ సభ ఎంపీలు మల్లు రవి, రఘురామిరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## తెలుగులో ప్రమాణం చేసిన తెలుగు ఎంపిలు

➢ మొదటి పేజీ తరువాయి



ప్రహ్లాద్ జోషి సంస్కృతంలో ప్రమాణం చేశారు. ఇక కేంద్రమంత్రి, శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్రమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన ఇవాళ పార్లమెంట్‌లో ఎంపీగా ప్రమాణం చేశారు. శ్రీకాకుళం నుంచి మూడోసారి ఎంపీగా విజయం సాధించిన రామ్మోహన్ ఇప్పుడు తొలిసారి కేంద్రమంత్రి అయ్యారు. గతంలో రామ్మోహన్ నాయుడు తండ్రి ఎర్రన్నాయుడు కూడా కేంద్రమంత్రిగా దేశానికి సేవలు అందించారు. ఉత్తరాంధ్రకు చెందిన మరో ఎంపీ సైకిల్‌పై పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. విజయనగరం నుంచి విజయం సాధించిన కిలిశెట్టి అప్పలనాయుడు తనకు సీటు ఇచ్చి పార్లమెంట్‌లో కూర్చోబెట్టిన సైకిల్‌పైనే లోక్‌సభ సమావేశాలకు హజరయ్యారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా ప్రమాణం చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణం చేశారు. ప్రధాని మోదీతో ప్రమాణస్వీకారాలు ప్రారంభమ య్యాయి. ఆ తర్వాత కేంద్ర మంత్రుల ప్రమాణాలు కొనసాగాయి. రెండ్రోజుల పాటు ఎంపీలు సభలో ప్రమాణం చేయబోతున్నారు. తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేయడం విశేషం.తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి (భాజపా), కింజరాపు రామ్మోహన్ నాయుడు (తెదేపా), పెమ్మసాని చంద్రశేఖర్ (తెదేపా), బండి సంజయ్ (భాజపా), భూపతిరాజు శ్రీనివాసవర్మ (భాజపా) తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు.తొలుత ఏపీ ఎంపీలకు అవకాశం రాగా.. అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయలు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెదేపా ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



వలిగొండ జూన్ 24 (నిజం చెపుతాం)

తెలంగాణ రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నందుకుగాను మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉక్కుర్తి స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రుణమాఫీ పై క్యాబినెట్లో ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు సైదులు సమాచార కార్యదర్శి చెవ్వ నాగరాజు బూడిద బిక్షం బత్తేపు అంజయ్య పోలేపాక ప్రభాకర్ బూడిద జహంగీర్ పిట్టల గణేష్ బూడిద నరసింహ మారబోయిన అంజయ్య ఉక్కుర్తి చంద్రయ్య శ్రీను స్వామి గంజి అశోక్ మల్లం సాలయ్య ఎడవెల్లి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి పాలాభిషేకం



నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం జూన్24(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం రైతులకు ఒకే దఫాలో 2 రెండు లక్షల రుణమాఫీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతుకు ఒకే దఫాలో ఐదేళ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలు మాఫ్ చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ సందర్భంగా నారాయణపురం మండల కేంద్రంలో నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్,మండల నాయకులు ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నరసింహ్మ,ఎండి అక్బర్ అలీ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కడి చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ ,మాజీ సర్పంచ్ కాంటాక్ట్ నరసింహ్మ,చిలుకూరి శ్రీనివాసులు,బద్దుల యాదగిరి, నయీమే షరీఫ్, రేవనపెల్లి గోపాల్,అబ్బనగోని వంశీ యాదవ్,ఇస్తారి,కృష్ణ, వీరయ్య,పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ ప్రకటన పట్ల సీఎం రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి,కృతజ్ఞతలు



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

సంస్థాన్ నారాయణపురం జూన్24(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీల మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 2 రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కైసర్ కృతజ్ఞతలు తెలిపారు.కైసర్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయకుండా కాలయాపన చేసింది గత ప్రభుత్వం అందించిన రుణమాఫీ డబ్బులు రైతులకు వడ్డీలకే సరిపోయిందని దీనితో రైతులు అప్పు చేయాల్సి వచ్చిందని వాపోయారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాట ప్రకారంగా 2 రెండు లక్షలు ఒకేసారి రుణమాఫీ అమలు చేయడం పట్ల రైతులకు ఎంతో సంతోషంగా ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం కాంగ్రెస్ పార్టీలో చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం జూన్24 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం గాంధీనగర్ తండా కు చెందిన బాణావత్ గణేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.గణేష్ నాయక్ కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరు సతీష్,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి,ముద్దంగుల నరసింహ్మ,ఎండి అక్బర్ అలీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో చిలుకూరి శ్రీను,కుందరపు యాదయ్య,పాలకూర్ల స్వామి,వీరయ్య,గోపాల్, బాలకృష్ణ,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ జిల్లా ఇన్చార్జిగా..ఇంజ మహేష్ మాదిగ



రాజాపేట,జూన్24(నిజంచెపుతాం)రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్ మాదిగ యాదాద్రి భువనగిరి జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య (ఎంఈఎఫ్) జిల్లా ఇన్చార్జిగా, నియామకమయ్యారు.ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలోరాష్ట్ర అధ్యక్షులు మచ్చ దేవేందర్ ప్రసాద్ నియామకపుత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మాదిగ ఉద్యోగుల పక్షాన నిరంతరం పోరాడుతానని,తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్నమాదిగ,రాష్ట్ర ఎం ఈ ఎఫ్ నాయకులకు గట్టు మల్లయ్య మాదిగ,యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ పి,ఎమ్మెస్ఎఫ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చే కార్యక్రమం ఈ ప్రజావాణి.. ఎమ్మెల్యే -బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్ జూన్ 24 (నిజం చెపుతాం)

ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా తీసుకున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి –బి ఎల్ ఆర్ గారు.. వేములపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మరియు మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పాల్గొని మండల అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గౌ ,, శ్రీ రేవంత్ రెడ్డి గారు ఈ ప్రజా వాణి కార్యక్రమాన్ని హైదారాబాద్ లోని ప్రజా భవన్ లో ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే.. అలాగే గతంలో ఈ ప్రజావాణి కార్యక్రమం వారంలో ఒకరోజు జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించేవారు .. కానీ ప్రజలు అక్కడివరకు వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారు అనే ఉద్దేశంతో ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉండేలా మన మండల కార్యాలయంలోనే ప్రతీ సోమవారం మండల స్థాయి ఉన్నత అధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు .. కావున ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నాము .. అలాగే అధికారులు కూడా దరఖాస్తులు స్వీకరించిన వెంటనే వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ... ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ గారు, ఎంపీడీవో గార్లు, మండల ఉన్నత అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వేములపల్లి లో అంగన్వాడి కేంద్రం-2 ప్రారంభోత్సవం



మిర్యాలగూడ టౌన్ జూన్ 24(నిజం చెపుతాం). ఈరోజు వేములపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రం-2 ని ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి –బి ఎల్ ఆర్ గారు .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గర్భిణి మహిళలకు పోషక ఆహార పదార్థాలు అందించమే కాకుండా, పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారిని బడి బాట పట్టే విధంగా తీర్చిదిద్దుతాయి... అంతేకాదు ప్రతీ పిల్లవాడికి మొదట అక్షరాలు నేర్పించే గురువు కూడా అంగన్వాడీ టీచర్స్ కావున వారు బాధ్యతగా మెలుగుతూ పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని, విద్యని అందించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




మిర్యాలగూడ టౌన్ జూన్ 24(నిజం చెపుతాం). ప్రగతి ఫౌండేషన్ మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది

ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ గారు అంజద్ గారు మాట్లాడుతూ రక్తదానం చాలా మంచిది ఆపదలో ఉన్న వారిని కాపాడుతుంది అని మాట్లాడుతూ రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్స్ ఇచ్చారు వారికి గాని వారి బంధువులకు గాని ఆ సర్టిఫికెట్ చూపించినట్లయితే వాళ్లకు ఆపద సమయంలో డాక్టర్ గారు రక్తదాతకు రక్తం అరేంజ్ చేయడం జరుగుతుంది అని చెప్పాడు . ఈ కార్యక్రమంలో జి పవన్ కుమార్ ఫౌండర్ఉపేంధర్ రంజిత్ అరవిందు సైదులు రాంబాబు షాహిద్ యశ్వంత్ పురం జానయ్య మధు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలకై డిమాండ్

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ్మా కురుమ
- అన్ని ప్రైవేటు పాఠశాలలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి
- ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపర్చాలి.
- అన్ని ప్రైవేటు స్కూళ్లలో తరగతుల వారిగా ఫీజుల వివరాలు నోటీస్ బోర్డు పై పెట్టాలి



సంస్థాన్ నారాయణపురం జూన్ 24(నిజంచెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అనుమతి లేకుండా విచ్చలవిడిగా నడిపిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈరోజు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి(ఆర్ డీవో )కి వినతి పత్రం సమర్పించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ.ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ

జిల్లాలో విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు.పర్మిషన్ లేకుండా క్లాసులు నిర్వహిస్తు జిల్లాలోని ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారని అన్నారు. బుక్ ఫీజ్,బడి ఫీజు,బస్సు ఫీజు, ట్యూషన్ ఫీజ్,డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు.స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లైన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి పేదల సొమ్మును దోచుకుంటున్నారు 2005 ఫీజు నియంత్రం చట్టం అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల నుండి నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా యూనిఫాం, పాఠ్యపుస్తకాలు,స్యూజ్ లు, పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్న సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం చూస్తే ఇది అంతా అధికారులకు తెలిసే వారి కనుసన్నల్లోనే జరుగుతుందనిపిస్తుంది అని అన్నారు.అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గణం నర్సింహ్మా కురుమ ఆర్ డివో ని కోరారు.ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బైకన్ నరేందర్ యాదవ్,నారి బాలరాజు కురుమ,అరిగే సైదులు కురుమ,గణం శివ,కవిడే నర్సింహ్మా,సిలివేరు గాలయ్య,ఆంజనేయ చారి, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల నరసింహ ఆశయ సాధనకు కృషి చేయాలి



సంస్థాన్ నారాయణపురం జూన్24(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం మహమ్మదాబాద్ గ్రామంలో అమరజీవి మాజీ సర్పంచ్ ముత్యాల నరసింహ ప్రథమ వర్ధంతి ని ఆయన స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు,ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ నరసింహ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన గ్రామపంచాయతీ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు తోకల రామ్ రెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య,మండల కార్యవర్గ సభ్యులు కలకొండ సంజీవ, సింగల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, భీమనపల్లి గాలయ్య,పల్లె మల్లారెడ్డి,గడ్డం యాదయ్య, జనగామ ఎట్టయ్య,నరసింహ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



ఐఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి పగిళ్ల నరేష్

సంస్థాన్ నారాయణపురం జూన్24(నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణలో సమర్థవంతుడైన ప్రజా నాయకుడు

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఐఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో బలమైన ముద్రవేసినకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి కల్పించినట్లయితే మునుగోడు నియోజవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పోవడానికి కృషి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ నాయక్

సంస్థాన్ నారాయణపురం జూన్24(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని మరొకసారి నిరూపితమైంది ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఏక కాలంలో 2 రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడానికి సర్వం సిద్ధం చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ నాయక్ తెలియజేశారు.ప్రతి ఒక్క రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం కొరకై 31వేల కోట్ల రూపాయలని ఇవ్వడం జరుగుతుంది.ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయాలు ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యం దీనికి సహకరించినటువంటి మంత్రులకు,ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిధుల కొరత... వెక్కిరిస్తున్న పంచాయితీ పాలన





పెన్ పహాడ్ జూన్ 24 నిజం చెపుతాం:
నిధుల లేమితో గ్రామపంచాయతీలు కొట్టుమిట్టాడుతు న్నాయి. అభివృద్ధి పనులు, మరమ్మతులకు ఆటంకంగా మారుతుంది. సర్పంచుల పదవీకాలం ముగిసి ఐదు నెలలు అవుతోంది. అప్పటినుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అప్పటినుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. సర్పంచుల పదవులు ముగిసేనాటికి ఖాతాల్లో సున్నా నిలువలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు రాకపోగా.. ఎప్పుడు వస్తాయో స్పష్టత లేకపోవడంతో పాలనకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతోంది.. నిధుల లేమితో సర్దుబాటుతో కాలం వెళ్లదీస్తున్నట్లు కార్యదర్శులు చెపుతున్నారు. వానాకాలం ప్రారంభం దృశ్య పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని జిల్లా అధికారులు ఆదేశిస్తున్నారు. దీంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి...

### ఆదాయం అంతంత మాత్రమే

ఉమ్మడి జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి చాలా పంచాయితీలకు ఆదాయం అంతంత మాత్రమే. వచ్చిన కొద్దిపాటి నిధులతో కార్మికుల వేతనాలు. నిర్వహణ పనులు చేపడుతున్నారు. చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. కొందరు పెట్రోల్ బంకుల్లో అరువుపై డీజిల్ పోయించుకుని ట్రాక్టర్లు నడుపుతున్నారు. నిధుల లేమితో చెల్లింపుల్లో జాప్యం కారణంగా వాటిని నడపలేక పోతున్నారు. ప్రత్యేక అధికారుల పాత్ర నామ మాత్రమే అనే విమర్శలు ఉన్నాయి. పల్లె ప్రగతి పనులు చేపట్టాలంటే నిరంతరం నిధులు విడుదలయితేనే సాధ్యమవుతుంది నెలవారి పారిశుధ్య చెల్లింపులు లేక చాలా చోట్ల వారు పనులు మానుకుంటున్నారు. రక్షిత మంచినీటి పథకాలు. వీధి దీపాలు. ట్రాక్టర్ల వాయిదాలు. విద్యుత్ బిల్లులు. ఇలా కొన్ని నెల నెల కచ్చితంగా చెల్లించాల్సిందే. పెద్ద పంచాయితీల్లో పన్నుల వసూళ్లతో నెట్టుకొస్తున్నారు. చిన్న పంచాయతీల్లో ఆదాయ వనరులు కొరవడిక్కట్లు ఎదురవుతున్నాయి... పంచాయతీల్లో నిధుల కొరత విషయాన్ని రాష్ట్ర ఉన్నంత అధికారులకు నివేదించినట్లు పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు త్వరలో . వచ్చే వీలుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని కార్యదర్శులను ఆదేశించినట్లు వివరించినారు. ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

## చేనేత సహకార సంఘంలో కార్మికులకు వాటాదనం ఇవ్వాలని ఆర్డీవో కు వినతి పత్రం అందజేత



చౌటుప్పల్,జూన్ 24 (నిజంచెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చేనేత పని చేస్తూ వృత్తిని నమ్ముకున్న చేనేత కార్మికులకు చేనేత కార్మిక సహకార సంఘంలో వాటాదనం (ఆర్డర్ ఫామ్)ఇవ్వాలని సోమవారం చౌటుప్పల్ చేనేత మరియు అనుబంధ సంఘాల సభ్యులు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేత మరియు అనుబంధ కార్మిక సంఘం అధ్యక్షులు కర్నాటి జనార్ధన్ మాట్లాడుతూ చౌటుప్పల్ చేనేత కార్మికులము గత 20-25 సంవత్సరాల నుండి చేనేత వృత్తిని నమ్ముకొని చేనేత పని మీద ఆధారపడి ఉన్నామన్నారు.గత తెలంగాణ ప్రభుత్వం చేనేత వృత్తి పని చేస్తున్న వారిని గుర్తించి వారికి జియో ట్యాగ్ నెంబరు వేశారు.నిజమైన చేనేత కార్మికులను గుర్తించుటకు నేతన్న యాప్ తయారు చేసి లొకేషన్ ద్వారా మగ్గాన్ని గుర్తించి నేతన్న యాప్ ఆన్ లైన్ లోనమోదు చేశారన్నారు. అదేవిధంగా త్రిఫ్ట్ స్కీం ఆర్ డి -2 డబ్బులు గత సెప్టెంబర్2023 నుంచి అనగా 8 నెలల నుండి బ్యాంకులో జమ కావడం లేదన్నారు. చేనేత మిత్ర మరియు నేతన్న బీమా పథకాలను యధావిధిగా కొనసాగించి, నేతన్నకు 365 రోజులు పనిని కల్పించి,నేతలను భరోసా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుంకి రవికుమార్,సహాయ కార్యదర్శి పున్న సత్యనారాయణ, కోశాధికారి గర్దాసు సత్యనారాయణ, గంజి శ్యాంసుందర్ జెల్ల చంద్రమౌళి,డి. బిక్షపతి,బడుగు రాంప్రసాద్, పెండెం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పాటి మీది భక్తాంజనేయస్వామి,శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో పంచమ వార్షికోత్సవాలు



చౌటుప్పల్,జూన్24 (నిజంచెపుతాం):
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి రోడ్డు లో ఉన్న శ్రీ పాటి మీది భక్తాంజనేయ స్వామి దేవాలయం మరియు శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పంచమ వార్షికోత్సవములు సోమవరపు సత్తయ్య వెంకటమ్మ దంపతులు ఘనంగా వార్షికోత్సవములు మరియు మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, రుద్రహోభవములు ఘనంగా నిర్వహించారు. మరియు మహిళా భక్తులు కుంకుమార్చన ఘనంగా చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, ఆంజనేయస్వామి దేవాలయం అధ్యక్షులు సందగళ్ళ నాగరాజ్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్ కౌన్సిలర్లు సందగళ్ళ విజయ సతీష్ గౌడ్,ఎండి బాబా షరీఫ్,బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్,తాడూరి శిరీష పరమేష్ గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు,తాడూరి పరమేశ్,బొడిగె బాలక్రిష్ణ,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడుగు శ్రీనివాస్ గౌడ్,ఉడుగు మల్లేష్ గౌడ్, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదము నిర్వహించారు.

## రైతుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే ..సాధ్యం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.
తుంగతుర్తి ప్రతినిధి జూన్ 24 నిజం చెపుతాం
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడం పట్ల సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి బొమ్మ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చింతకుంట్ల వెంకన్న మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రతిపక్ష నాయకుల కుట్రలను చేధించి, ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు .రానున్న రోజుల్లో ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు, నియోజకవర్గంలో సుమారు 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇల్లు రానున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తున్న మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కు రుణమాఫీ చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో పనిచేసి అధిక స్థానాలు కైవసం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ బొంకూరి సుమన్, కటకం సూరయ్య, కటకం వెంకటేశ్వర్లు కటకం కిష్టయ్య రమేష్ యాదవ్, యాకయ్య, భాస్కర్ నాయక్, బొంకూర్ రంజిత్ ,బొంకురి నాగయ్య, వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## రక్షణ గోడలు లేని బ్రిడ్జి సీసీ రోడ్డు కుంగి లోతైన గుంత



పెన్ పహాడ్ జూన్ 24 నిజం చెపుతాం:
మండలంలోని ధూపహాడ్ గ్రామములో అశోక్ నగర్ లో పురాతన%శీ% నిర్మించిన రక్షణ గోడలు లేని బ్రిడ్జి పురాతన%శీ% వేసిన సీసీ రోడ్డు కుంగి లోతైన గుంతగా ఏర్పడినది బ్రిడ్జికి అతి సమీపంలో ఉన్న లోతైన గుంత గమనించక సైకిల్ మోటార్లపై వెళు తున్నవారు అదుపుతప్పి ప్రమాదాలకు చోటు చేసుకుంటుంది ఎస్ఎస్పి లిఫ్ట్ కెనాల్ పై నిర్మించిన పాత బ్రిడ్జికి రక్షణ గోడలు లేని కారణంగా పిల్లలు పెద్దలు సైకిల్ మోటార్లు అదుపుతప్పి కాలువల లో పడిపోతున్నారు పాత బ్రిడ్జి గోడలు ఏర్పాటు చేసి, కుంగిపోయిన పాత సిసి రోడ్డును వెంటనే మరమ్మతులు చేయించాలని పాత బ్రిడ్జి మరమతుల, రక్షణ గోడల నిర్మాణం కోసం నిధులు మంజూరు చెయ్యాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అనాజీపురం ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్స్

పెన్ పహాడ్ జూన్ 24 నిజం చెప్తాం:
పెనపహాడ్ మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను మిగిలివున్న ఖళీలను స్పాట్ అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుంది.ఖాళీల వివరాలు :6వ తరగతి : 30 ఖాళీలు 7వ తరగతి : 20 ఖాళీలు 8వ తరగతి : 15 ఖాళీలు 9వ తరగతి : 10 ఖాళీలు 10వ తరగతి :10 ఖాళీలు గలవు. వీటిని స్పాట్ అడ్మిషన్స్ ద్వారా నింపడం జరుగుతుంది. ఆసక్తి గల విద్యార్థులు మీ యొక్క టిసి %uౖ% స్టడీ కండక్టు , ఆధార్ జిరాక్స్, 2 పాస్ ఫొటోస్ తీసుకొని పాఠశాల కార్యాలయం లో సంప్రదిచగలరని ప్రిన్సిపాల్ జి ప్రమీల ఒక ప్రకటనలో తెలియజేశారు.నోట్ : ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో పరిమిత సీట్లు గలవు, పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులు వెంటనే సంప్రదిచగలరు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకు మేలు.

ఉద్యాన శాఖ అధికారిని.. స్రవంతి
తుంగతుర్తి ప్రతినిధి జూన్ 24 నిజం చెబుతాం



తుంగతుర్తి ఉద్యాన అధికారి వి స్రవంతి పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ పామ్ కంపనీ డి జిఎం యాదగిరి మండల పరిధిలోని మాజీమంత్రి శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి నూతనంగా సాగు చేస్తున్నటువంటి ఆయిల్ పామ్ తోటను సోమవారం క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని తెలియజేశారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం డ్రిప్పుకి, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుంది. ఎస్సీ ఎస్టీ రైతులకు 100%, బీసీ సన్న చిన్న కారు రైతులకు 90% ఇతర కేటగిరి రైతులకు 80% రాయితీ కలదు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుంది.. మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను సాగు చేయాలని రైతులకు సూచించారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్నఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ వారికి దరఖాస్తు చేయగలరు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపనీ సూర్యాపేట జిల్లా మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రాచలం మరియు రైతులు రామ్మూర్తి పాల్గొన్నారు

## కెనరా బ్యాంక్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి



కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ అభినవ్ గుప్తా
తుంగతుర్తి ప్రతినిధి జూన్ 24 నిజం చెపుతాం
కెనరా బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి తేవాలని కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ అభినవ్ గుప్తా వెల్లడించారు. సోమవారం మండల కేంద్రంలో ఈగ లక్ష్మయ్య నూతన గృహంలో కెనరా బ్యాంక్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుకు కావాల్సిన నూతన వరులను మొత్తం నూతన హౌస్ లో పొందుపరిచిన లక్ష్మయ్య ను అభినందించారు. గడిచిన 20 సంవత్సరములు సేవలందించి 160 కోట్ల పైచిలుకు టర్నోవర్ బ్యాంకు సాధించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నూతన ఏటీఎం, 200 మందికి పైచిలుకు బ్యాంకు వినియోగదారులకు లాకర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. వినియోగదారులు పూర్తిగా ఆన్లైన్ సేవను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కాటూరి రామాచార్యులు, కెనరా బ్యాంక్ మేనేజర్ రవి నాయక్, సిబ్బంది అశోక్ నవీన్ వెంకన్న వినియోగదారులు పాల్గొన్నారు


## తొగర్రాయి గ్రామంలో శ్రీ నామాల లక్ష్మీ నరసింహ స్వామి నూతన దేవాలయ కమిటీ ఎన్నిక



కోదాడ రూరల్,జూన్24(నిజం చెపుతాం)
కోదాడ మండలం తొగర్రాయి గ్రామం నందు వెలసిన శ్రీ నామాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునర్నిర్మాణం కొరకు నూతన కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది.నూతన దేవాలయ కమిటీ చైర్మన్ అమరబోయిన రామారావు, వైస్ చైర్మన్ కన్నెబోయిన సత్యనారాయణ, సెక్రటరీ బాలే బోయిన వెంకటేశ్వర్లు, ట్రెజరీ బాల బోయిన గోపయ్య, మరియు గౌరవ సలహాదారులు, శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం చైర్మన్ అమరనేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారెళ్ళ మాలాద్రి, పోతురాజు నరసయ్య, దొంగల సైదులు, ఎలమర్తివెంకటనారాయణ, మునగ మధు, గుండెబోయిన వీరబాబు, గుండెబోయిన శ్రీను, కుక్క దపు వీరయ్య, జడ రామారావు, దేవ పొంగు నాగరాజు, గాజుల గోపి, అమరబోయిన కొండలు, పుట్టపాక ఉపేందర్, బాలే బోయిన బాలరాజు, అమరబోయిన ఉపేందర్, జూలకంటి బాలరాజు, జూలకంటి వెంకన్న, మునగ రామారావు, లిక్కి వల్ల రాజు, పట్టీల బాబు, కొండ వీరయ్య, అమరబోయిన కళింగరాజు చిన్న వీరబాబు, జడ రామారావు, గుండెబోయిన శ్రీను తదితరులు గ్రామ పెద్దలు పాల్గొని ఆ యొక్క నామాల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు, దీవెనలు, తొగర్రాయి గ్రామంలో మరియు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలని ప్రతి ఒక్క కుటుంబం దినదిన అభివృద్ధి చెందాలని అన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## దేవాలయం భూములు కౌలు వేలం పాట



కోదాడ,జూన్24(నిజం చెపుతాం)

తమ్మర బండ పాలెం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం భూముల( కౌలు ) వేలం పాటకు గ్రామ పెద్దలు, మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ పరిధిలో బహిరంగ వేలంపాట నిర్వహించబడినది. దేవాలయం భూములు(కౌలు ) వేలం పాట ద్వారా దక్కించుకున్న రైతుల వివరములు.

1.) సర్వే నెంబర్ 147 (మూడు ఎకరంలు (తరి) సామినేని వెంకటేశ్వర్లు గారు 1,32000/- రూపాయలు2.) సర్వే నెంబర్ 148 (తరి/ మెట్ట ) ఆరు ఎకరములు మందరపు రమేష్ గారు రెండు లక్షల 61 రూపాయలు. 3.)సర్వే నెంబర్ 147 ( రెండు ఎకరంలు మెట్ట) తుమాటి రామయ్య గారు 1,01,000రూపాయలు 4.)సర్వే నెంబర్ 276 ( ఒక్క ఎకరం, ఒక్క కుంటా తరి) షేక్ నాగుల్ మీరా 32 వేల రూపాయలు 5.) సర్వే నెంబర్ 431 433 రెండు ఎకరముల 39 కుంటలు తరి) సూరంపల్లి వీరభద్రం గారుఒక లక్ష ఇరవై రెండు వేల రూపాయలు. ఇట్టి కార్యక్రమమునకు విచ్చేసిన గ్రామ పెద్దలు దేవాలయం చైర్మన్ బత్తినేని వేణు, కమిటీ సభ్యులు సామ రాధాకృష్ణారెడ్డి,మాజీ చైర్మన్ కనగల శ్రీధర్,బొల్లు ప్రసాద్, కనగాల రవి, కేఎల్ఎన్ ప్రసాదు, సజ్జ వెంకటేశ్వరరావు, మందరపు బిక్షమయ్య,కోదాటి లక్ష్మీనారాయణ, సామినేని నరసింహారావు, దేవాదయ ఈవో తుమ్మల వెంకట చలపతి, మొదలగు వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన గౌరవ శ్రీ సన్ ప్రీత్ సింగ్ %ఖూూ% గారు, ఇట్టి కార్యక్రమం లో గౌరవ అడిషనల్ ఎస్పీ శ్రీ నాగేశ్వర రావు గారు మరియు జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ గా నాగరాణి భాధ్యతలు స్వీకరణ



పోడూరు జూన్ 24,నిజం న్యూస్ ప్రతినిధి.పశ్చిమగోదావరి కలెక్టర్ గా సి. నాగరాణి నియమితులయ్యారు. ప్రస్తుత కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ చిత్తూరు జిల్లా కలెక్టర్ గా బదిలీ కాగా ఆస్థానంలో నాగరాణి నియమితులయ్యారు. జిల్లాల పునర్విభజన జరిగిన తరువాత పశ్చిమకు మొట్టమొదటి కలెక్టర్ గా ప్రశాంతి పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు.రాజకీయ వత్తిళ్లకు తలొగ్గకుండా పనిచేశారు. కొన్ని సందర్భాలలో ప్రజాప్రతినిధులకు ఆమె కంటకింపయ్యారు కూడా. ఎన్నికల ముందు ఆమె బదిలీ పై వెళ్లారు. నూతన కలెక్టర్ నాగరాణి జిల్లా కు వస్తున్న రెండవ మహిళా కలెక్టర్ కావడం విశేషం. ఈమె ఎక్కడ పనిచేసినా తనదైన గుర్తింపు పొందారు. అభివృద్ధి లో గాడిలో పడని పశ్చిమ గోదావరి జిల్లాను ముందుకు నడిపే సత్తా ఉన్న ఐఏఎస్ ఆఫీసర్ అని ఆమె సమర్థత తెలిసినవారు చెపుతున్నారు. 2011-14 వరకు ఐటీడీఏ పీవోగా పని చేశారు. తర్వాత గ్రామీణ ఉపాధి హామీ పని డైరెక్టర్ గా విధులు నిర్వహించారు. చేనేత జౌళిశాఖ సంచాలకురాలిగా 2022 ఆగస్టు వరకు విధుల్లో ఉన్నారు. ప్రస్తుతం సాంకేతిక విద్యా విభాగానికి డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. రాష్ట్రస్థాయిలో విభిన్న విభాగాలకు డైరెక్టర్ గా విధులు నిర్వహించటంతో ఆ అనుభవంతో జిల్లాలోని అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపించే అవకాశం ఉందిని ప్రజలు అంటున్నారు.

## సాగులో ఉన్న రైతులకు సాగు పట్టా ఫారములు పాసు పుస్తకాలు వెంటనే మంజూరు చేయాలి..

### ఏపీ రైతు సంఘం జిల్లా సమితి డిమాండ్.



ఆర్డీవో కార్యాలయ ఆవరణ ముందు ధర్నా నిర్వహించిన జిల్లా సమితి నాయకులు.

ధర్మవరం జూన్ 24 (నిజం చెపుతాం) సాగులో ఉన్న రైతులకు సాగు పట్టా ఫారములు పాసుపుస్తకాలు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి. రమణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోలేపల్లి ముత్యాలప్పలు మాట్లాడుతూ ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల రైతులు ప్రభుత్వ భూములను చదును చేసుకుని సాగు చేసుకుంటూ అనేక సంవత్సరాలుగా ఉపాధిని పొందుతున్నారని, కానీ గతంలో అధికారులు సైతం సర్వే నిర్వహించడం జరిగిందని కొన్ని ప్రాంతాల్లో అసైన్డ్ కమిటీ కూడా గుర్తించి లిస్టులో కూడా పేర్లను ప్రకటించడం జరిగిందన్నారు. తదుపరి రైతులకు పట్టా ఫారం గాని పాసుపుస్తకం లో గాని ప్రభుత్వం మంజూరు చేయలేకపోవడం దారుణం అని తెలిపారు. ఇప్పటికైనా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాగు చేస్తున్న భూములకు హక్కులను కల్పించి బ్యాంకుల ద్వారా రుణాలను పొందే సౌకర్యాన్ని నువ్వు కల్పించి పంటలు నష్టపోతే ఇన్సూరెన్స్ పొందే అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే రైతులను ఆదుకోకపోతే, రాష్ట్రంలో ఆహార కొరత ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోవాలని తెలిపారు. తదుపరి ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి కు వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుల్లాయప్ప నాయకులు బండల వెంకటేష్, నాగభూషణం, రైతులు ధనుంజయ, సూర్యనారాయణ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి శుక్లమును ప్రారంభ దశలోనే గుర్తించాలి, లేనియెడల కంటిచూపు పోయే అవకాశాలు ఉన్నాయి...



రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ ఎస్. నరసింహులు.

ధర్మవరం జూన్ 24 (నిజం చెపుతాం) కంటి శుక్లమును ప్రారంభ దశలోనే గుర్తించి, తగిన సమయంలో కంటి ఆపరేషన్ చేసుకోవాలని, నిర్లక్ష్యం చేసిన ఎడల కంటిచూపు పోయే ప్రమాదం ఉందని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు. డాక్టర్. ఎస్. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా కంటి శుక్ల మాసోత్సవాలు సందర్భంగా ప్రజలకు కంటి శుక్లముపై అవగాహన విషయాలను వారు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కంటి చూపు పోయే ప్రమాదం ఉంది అంటే దానికి కారణం కంటి శుక్లము అని తెలిపారు. కంటి శుక్లాం నొప్పి లేకుండానే క్రమేనా చూపు తగ్గుతూ వస్తుందని, కంటి శుక్లము రావడం సహజంగా వస్తుందని తెలిపారు. కంటి శుక్లము రాకముందు వచ్చిన తర్వాత వాటిని వివరంగా చిత్రపటం ద్వారా వివరించారు. షుగర్ వ్యాధికి ఉన్నవారు కంటి శుక్లము వస్తుందని, బట్ట తెర కనబడినట్లు కంటి శుక్లము వస్తుందని నిర్లక్ష్యం చేయరాదని, చేస్తే కంటి చూపు పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కంటి శుక్లమ్మును ప్రారంభ దశలో గుర్తించి కంటి వైద్యుల ద్వారా వైద్య చికిత్సలు పొంది కంటి అద్దాలను వాడకం ద్వారా నివారించే అవకాశం కూడా కలదని తెలిపారు. కంటి శుక్లాలు పుట్టుకతో వచ్చుట, వృద్ధాప్యంలో వచ్చేవి, కంటి జబ్బుల వలన, చక్కెర వ్యాధి వలన, కొన్ని మందుల వలన కూడా కంటి శుక్లములు తప్పక వస్తాయని తెలిపారు. కంటి శుక్లము యొక్క లక్షణాలలో ప్రకాశవంతమైన కాంతిని చూడలేకపోవడం, వాహనాల యొక్క కాంతిని భరించలేక నిలబడిపోవడం, కంటి చూపులో నల్ల మచ్చలు కనిపించడం, గ్రామీణ కంటి చూపు తగ్గడం లాంటివి లక్షణాలు అని తెలిపారు. టార్చ్ లైట్ వెలుతురుతోనే శుక్లములను గుర్తించిన, మైక్రోస్కోప్ ద్వారా పరీక్షించడం ఎంతో అవసరమని తెలిపారు. కంటికి చుక్కల మందు ల వలన కంటి శుక్లము కరిగిపోయే అవకాశం లేదు అని తెలిపారు. కంటి శుక్లము ఆపరేషన్ చేసే ముందు, మూత్ర పరీక్ష, రక్తపోటు పరీక్ష, కంటిలో ఒత్తడి గుర్తించుట, కంటిలో నీటి ప్రవాహంలోని అడ్డంకులను పరీక్షల ద్వారా గుర్తించాలని తెలిపారు. కంటి శుక్లము కు ఆపరేషన్ చేయించుకున్న తర్వాత డాక్టర్ సూచించిన మేరకు తప్పకుండా చుక్కల మందులు క్రమేనా వేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వే తర స్వచ్ఛంద సంస్థల ద్వారా కూడా రవాణా సౌకర్యంతో పాటు మందులు కంటి అద్దాలు ఉచితంగా పొందవచ్చునని తెలిపారు.

## నేను ప్రభుత్వ పాఠశాల విద్యార్థినే విద్యార్థినులతో ఎమ్మెల్యే కరచాలనం

- విద్యారంగంలో త్వరలోనే సమూల మార్పులు, ప్రక్షాళన జరుగుతుంది
- జడ్పీ ఉన్నత పాఠాశాలల్లో టాప్-5 విద్యార్థులకు ఎమ్మెల్యే సొంత డబ్బుతో ఉపకార వేతనాలు
- వినుకొండలో విద్యార్థినులకు విద్యా కిట్లు పంపిణీ చేసిన జీవీ, మక్కెన



వినుకొండ టౌన్ జూన్ 24 (నిజం చెపుతాం) వినుకొండ పట్టణంలోని జడ్పి బాలికల పాఠశాలలో విద్యా కిట్లు పంపిణీ చేయడానికి వచ్చిన వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులుతో కరచాలనం చేయడానికి విద్యార్థులు ఉత్సాహం చూపారు జీవి విద్యార్థినులకు స్నేహ హస్తం అందజేసి కరచాలనం చేయడంతో విద్యార్ఫినులు ఉప్పొంగి పోయారు తమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆంజనేయులు విద్యార్థినుల ఉత్సాహానికి ఆనందం వ్యక్తం చేస్తూ తను విద్యార్థినులతో చక్కని హావభావాలతో నేనూ పిల్లాడినే అంటూ విద్యార్థినులతో ముచ్చటించారు ఈ సన్నివేశం విద్యార్థినులకు ఉపాధ్యాయులకు ఆనందం కలిగించింది. రాష్ట్ర విద్యా రంగంలో త్వరలో సమూల మార్పులు, ప్రక్షాళన ఉంటుందని తెలిపారు తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు. వినుకొండ నియోజకవర్గ పరిధిలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో టాప్-5 స్థానాల్లో నిలిచే విద్యార్థినీ, విద్యార్థులకు సొంతంగా స్కాలర్‌షిప్‌లు ప్రతి ఏడాది అందిస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు. ఎమ్మెల్యే జీవీ. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ వినుకొండ నుంచి 10 మంది ఎమ్మెల్యేగా గెలిస్తే 3సార్లు విజయం సాధించి ఆ ఘనత సొంతం చేసుకున్న ఏకైక వ్యక్తి జీవీ ఆంజనేయులే అన్నారు. విద్య, విద్యార్థుల పట్ల అపార గౌరవం ఉండడంతోనే శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఎంతోమందికి చేయూతనిస్తున్నారు అని కొనియాడారు. కొత్త ప్రభుత్వం రాగానే పాత ప్రభుత్వం రూపొందించిన కిట్లను ఎక్కడా పక్కనపెట్టకుండా, పక్షపాతధోరణి చూపకుండా వాటినే విద్యార్థులకు పంచే కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టారంటే ఈ రాష్ట్రం, ప్రజల పట్ల ఆయనకు ఉన్న అవగాహనను అర్థం చేసుకోవాలన్నారు. ఎన్ఎస్పీ కాలనీలో పాఠశాల భవనం పూర్తి చేసి విద్యార్థుల్ని అక్కడికి పంపేందుకు జీవీ చొరవ తీసుకుంటారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే నిర్మించే వారే తప్ప కూల్చేవారు కాదని పేర్కొన్న మక్కెన విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే జీవీ కృషి చేస్తారనే నమ్మకం అందరిలో ఉందన్నారు.

## ప్రారంభమైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక.. ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి



ధర్మవరం జూన్ 24 (నిజం చెపుతాం) పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో కొత్త ప్రభుత్వం ప్రారంభించిన ప్రజల సమస్యల పరిష్కారం కొరకు"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను" ప్రారంభించడం జరిగిందని ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించేందుకు మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పేరుతో అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మార్చి 16 నుంచి వినుతల స్వీకరణ నిలిచిపోవడం జరిగిందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి సమస్యలతో కూడిన అర్జీలను స్వీకరించడం జరిగిందని వారు తెలిపారు. ఇందులో మొత్తము ఎనిమిది అర్జీలు రావడం జరిగిందని, అందులో రెండు కలెక్టరేట్ ద్వారా రావడం జరిగిందని, మిగిలిన 6లో భూమి సర్వేలో రేగాటిపల్లి, చిగి చెర్ల గ్రామాలు, స్మశాన వాటిక కొరకు బత్తలపల్లి, చెన్నై కొత్తపల్లి, కుటుంబ భూ వివాదాల కొరకు ఒకటి, రైతుల వాసు పుస్తకాలు కోరుట. ధర్మవరం నుండి 1 వెరసి ఆరు అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. తదుపరి ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ సంబంధిత ఆర్జీలను పరిశీలించి,సంబంధిత అధికారుల ద్వారా సత్వరమే పరిష్కరించేటట్లు చర్యలు గైకొంటామని తెలిపారు.

## రజకుల సమస్యలను పరిష్కరించండి.. హిందూపురం రజక సంఘం పార్లమెంట్ కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి.



ధర్మవరం జూన్ 24 (నిజం చెపుతాం) పట్టణంలో రజకులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, అందులో రజకులకు నూతన ధోబి గాట్లు కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని కోరుతూ ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు రజక సాధికార సమితి హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ మాల్యవంత్య నారాయణస్వామి తదితర రజకుల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రజకుల సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైందని, ప్రస్తుత ప్రభుత్వం ద్వారా మీ ఆధ్వర్యంలో రజకుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని వారు పరిటాల శ్రీరామును కోరారు. స్పందించిన పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తమ సమస్యలను తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు. అనంతరం రజకులు పరిటాల శ్రీరాములు శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మస్తానప్ప, మాల్యవంతం వెంకటేష్, రాజు, రామాంజి, టైలర్ నరసింహులు, రాధాకృష్ణ, తాడిమర్రి వేణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి శివశక్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం



వినుకొండ రూరల్ జూన్ 24 (నిజం చెపుతాం) అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని తక్షణసాయం అందించి ఆదుకున్నారు వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. జీవనభృతికి కావాల్సిన నిత్యవసరాలు, నగదు సహాయాన్ని బాధితులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే వినుకొండ శ్రీనివాస నగర్‌లో కాలం శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో ఇంట్లోని వస్తు సామగ్రి మొత్తం కాలిపోయింది. ఘటన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా బాధితుడికి బియ్యం, నిత్యావసర సరకులు, వంట సామాగ్రి, 5 వేల నగదు సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే సతీమణి, శివశక్తి ఫౌండేషన్ ఛైర్మన్ లీలావతి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పేదలు ఎవరు ఆపదలో ఉన్నా రాజకీయాలకు అతీతంగా వెంటనే ఆదుకోవాలనే సదుద్దేశంతో తమ కుటుంబం తరఫున ఈ సేవాకార్యక్రమాలను ప్రారంభించామన్నారు. విద్యార్థులకు ఉపకారవేతనాలు, వృద్ధులకు సాయం, మహిళలకు స్వయం ఉపాధి సహా కష్టంలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యంగా ప్రారంభం నుంచీ పనిచేస్తున్నామన్న ఆమె త్వరలోనే ట్రస్ట్ కార్యకలాపాలు మరింత విస్తృతం చేస్తామన్నారు. పూర్తిగా సొంత నిధులతో చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజలు, పేదలపై ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకున్న ప్రేమాభిమానాలకు నిదర్శమని తెలిపారు లీలావతి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు పాల్గొన్నారు బాధితులకు మనోధైర్యాన్నిచ్చారు.

## తెలుగునాడు రాష్ట్ర ఉపాధ్యాయ కార్యదర్శి గా జయరాజు



రాజమహేంద్రవరం రూరల్: జూన్ 24(నిజం చెపుతాం న్యూస్

కడియం) మండలంలోని వేమగిరి తోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జయరాజు ని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జయరాజు ఇంతవరకు వివిధ హెూదాల్లో సీనియర్ ఉపాధ్యాయ నాయకులుగా జిల్లా రాష్ట్ర స్థాయిల్లో సేవలందించారు.టి.డి.పీ. రాష్ట్ర కేంద్ర కార్యాలయం లో వివిధ ప్రాంతాలకు చెందిన జిల్లా రాష్ట్ర ప్రతినిధుల సమావేశంలో జయరాజు పేరును రాష్ట్ర అధ్యక్షులు మన్నమ్ శ్రీనివాస్ ప్రతి పాదించగా మిగిలిన వారు బలపరిచి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ తమ సేవలకు గుర్తింపుగా తన పేరును ప్రతిపాదించిన రాష్ట్ర అధ్యక్షులు మన్నం వెబ్ అధినేత శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రామలింగప్ప, పినాకపాణి లకు మరియు జిల్లా రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘంలో ఉపాధ్యాయులకు అధిక సంఖ్యలో చేర్చి, వారికి మరింత సేవ చేస్తూ, వారి సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలియజేశారు. జయరాజు మాస్టారు ని పలువురు తెలుగుదేశం నాయకులు, మంత్రులు మరియు ఎంఈఓలు, ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఏపీ ప్రభుత్వం అంబేద్కర్ విదేశీ విద్యా యోజన పథకాన్ని కొనసాగించడం హర్షనీయం. తెదేపా నేత.

పోడూరు జూన్ 24,నిజం న్యూస్ ప్రతినిధి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత సమాజం తరఫున శుభాభినందనలు తెలియజేస్తున్నామని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మా ఆత్మగౌరాన్ని నిలబెట్టేదిచిగా అంబేద్కర్ విదేశీ విద్యా యోజన పథకాన్ని కొనసాగించడంతోపాటు గత ప్రభుత్వంలో ఉన్న జగనన్న విదేశీ విద్య పేరు మార్చటాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళితులందరు పక్షాన అభినందిస్తు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం తెదేపా దళిత యువ నాయకులు సిర్రా బాలాజీ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ 2015లో ఏర్పడిన అంబేద్కర్ విదేశీ విద్యా యోజన పథకాన్ని రాష్ట్రాల పరిధిలో బలహీనవర్గాల చదువుకు షెడ్యూల్ క్యాస్ట్ నుండి విదేశీ విద్య చదువుకోవడానికి ఎంతగానో ఉపయోగపడిన ఈ పథకం యొక్క పేరును మార్చి వందల కోట్ల రూపాయలను పక్కదోవ పట్టించిన జగన్మోహన్ రెడ్డి దళిత విద్యార్థులకు తీరని అన్యాయం చేశారని అయన పేర్కొన్నారు .ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకి దళితుల ఆత్మ గౌరవం నిలబెట్టే దిశగా అంబేద్కర్ విదేశీ విద్య పేరు మార్చడంపై సంతోషంగా ఉందని కూటమి ప్రభుత్వం కచ్చితంగా దళితుల బలహీన వర్గాల పక్షపాతి ప్రభుత్వం అని కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర దళిత సమాజం పక్షాన అయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన ప్రైవేట్ కళశాలల యాజమాన్య సంఘం



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 24(నిజం చెపుతాం): ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల విడుదల కోరుతూ ప్రైవేట్ కళాశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ దరఖాస్తు ఇచ్చారు. రాష్ట్రం లోని డిగ్రీ కళాశాలల కు రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాలనుండి ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయక పోవడం తో కళాశాలలు ఆర్థికంగా నష్టాల్లో మునిగిపోతున్నాయని ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకోవాలని డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో తేది 19 జూన్ న హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో రాష్ట్ర స్థాయిలో శాంతి దీక్ష చేసినా ప్రభుత్వం నుండి స్పందన లేక పోవడం తో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ రోజు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు నిధుల విడుదల లేదా ప్రభుత్వం నిధులు విడుదల చేసే వరకు విద్యార్థుల నుండి పూర్తి ఫీజు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ప్రజావాణి లో జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండంట్ యదా రామ కృష్ణ, శాతవాహన యూనివర్సిటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నలంద డిగ్రీ కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్, జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాల ల సంఘం అధ్యక్షులు కోరుట్ల అరునోదయ డిగ్రీ కళాశాల కరస్పాండంట్ పోతాని ప్రవీణ్ కుమార్,ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, జగిత్యాల శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండంట్ మునిపట్ల రాజేందర్, మెట్టుపల్లి వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండంట్ వేణుగోపాల్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జువ్వాడి నర్సింగరావు



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 24(నిజం చెపుతాం):జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో ఎంతమంది సిబ్బంది ఉన్నారో వైద్యులను అడిగి తెలుసుకున్నారు ఇంకా ఎంతమంది డాక్టర్లు సిబ్బంది కావాలని అడిగారు ఆసుపత్రి పూర్తిస్థాయిలో కానందున కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని కోరారు త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఆసుపత్రికి కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.వెటర్నరీ కళాశాల ను సందర్శించి కళాశాలలో ఎంతమంది వైద్యులు ఉన్నారో మౌలిక వసతులు అవసరం ఉన్నాయా వైద్య సిబ్బంది అవసరం ఉందా అని కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాస్ లు అడిగి తెలుసుకున్న జువ్వాడి నర్సింగరావు ఏమైనా అవసరాలు ఉంటే తనను సంప్రదిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ సునీత కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత కౌన్సిలర్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ,మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు వసీం, మ్యాకల నర్సయ్య ,కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం,మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గుండోజి శ్రీనివాస్, నాయకులు శీలం వేణుగోపాల్, ఆడేపు మధు,ఏలేటి మహిపాల్ రెడ్డి, గడ్డం వెంకటేష్,పోతుగంటి శంకర్ గౌడ్,ముత్యాల గంగాధర్,జక్కుల ప్రసాద్,రియాజ్ బురుగు రామస్వామిగౌడ్,తునికి సాయి గణేష్,గంగాధర్,రమేష్ గంగాదరి,సతీష్,గంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కోటిలింగాల కోటేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు





వెల్గటూర్ జూన్ 24(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి ఆలయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు సోమవారం దర్శించుకున్నారు. పీఎస్సార్ కు ఆలయ అర్చకులు నాగరాజు శర్మ ప్రత్యేక ఆహ్వానం పలుకగా ఆయన కోటేశ్వర స్వామిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపనులు కొన్నాళ్లుగా నిరవధికంగా ఆగిపోయినట్లు అర్చకులు పీ ఎస్సార్ దృష్టికి తీసుకు వచ్చారు. ఆలయంలో చేపట్టనున్న అభివృద్ధి పనులైన రాజగోపురం, సాళహారం త్రికుటాలయం పనులను పునరుద్ధరించే విదంగా మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, ధర్మపురి ఎమ్మెల్యే విప్పు లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి పునరుద్ధరిస్తామని అన్నారు. ఆలయ పరిసరాలను అందంగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధుల విడుదల కోసం కృషి చేస్తామన్నారు.అనంతరం పాషిగాం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో జిల్లా రా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నూనె శ్రీనివాస్, గెల్లి శేఖర్, ఎలుక రాజు, గాజుల రవికుమార్, విష్ణు, దావుల లక్ష్మన్, కాసం సంతోష్ మేకల సంతోష్, బొప్పు తిరుపతి గోపతినరేష్ , జైశెట్టి రాజు, పెద్ది సురేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## వికాస్ ఎక్సలెంట్ స్కూల్ పై అసత్య ప్రచారాలను నమ్మకండి - స్కూల్ యాజమాన్యం పి. మధుసూదన్ రెడ్డి

**- మా స్కూలు పై అసత్య ప్రచారాలు చేయకండి.**

**- వార్త సేకరణ నిజం దిన పత్రిక జర్నలిస్ట్ సిద్ధిక్.**





కల్వకుర్తి జూన్ 24 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని వికాస్ ఎక్సలెంట్ హై స్కూల్ బోనఫైడ్ వివాదం పై యాజమాన్యం వాస్తవాలు బయటపెట్టారు. స్కూల్ యజమాన్యం పి.మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అనూష మ్యాకల, వెంకటేష్ మ్యాకల, ల తండ్రి మల్లికార్జున్ తన కుమార్తె అయిన అనూష నీట్ పరీక్షల్లో మంచి మార్కులతో ర్యాంక్ సాధించిందని అని స్కూల్ బోనఫైడ్ కొరకు వికాస్ ఎక్సలెంట్ హై స్కూల్ ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా అనూష మ్యాకల వికాస్ ఎక్సలెంట్ స్కూల్ లో 3వ, 4వ తరగతులు 2013-14,2014-15 లో చదివారు. స్కూలు మారేటప్పుడు 5700/- రూపాయలు డ్యూ చెల్లించలేదు దీనిని యజమానియం గుర్తు చేసుకొని విద్యార్థిని తండ్రికి గుర్తు చేస్తూ , డ్యూ పెట్టి బోనఫైడ్ తీసుకోకుండా స్కూలు మారారు. డ్యూ రిజిస్టర్ లో క్లియర్ గా డ్యూ ఉందని రాసి ఉంది కాబట్టి యజమాన్యం ఫీజు చెల్లించి బోనఫైడ్ తీసుకోవాలని కోరారు. అనూష తండ్రి మల్లికార్జున్ యజమానియానికి బకాయిలు లేవని స్కూల్ స్టాఫ్ తో అసభ్యంగా ప్రవర్తించారు. మల్లికార్జున్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ ఐ.ఏ.ఎస్ కు ఫిర్యాదు చేసి ఎం.ఈ.ఓ ద్వారా నోటీసులు పంపించారు. స్కూల్ యజమాన్యం ఎం.ఈ.ఓ పంపిన నోటీసులకు సమాధానం గా డ్యూ రిజిస్టర్ లో రాసి ఉన్న బకాయిలను ఆధారంగా చూపడానికి సిద్ధంగా ఉన్నట్లు యజమాన్యం తెలిపారు. "అనుష తండ్రి మల్లికార్జున్ మీడియా సమక్షంలో డ్యూ రిజిస్టర్ లో బకాయిలు లేవని ఉంటే చూపియాలని చెప్పడంతో స్కూల్ యజమాన్యం డ్యూ రిజిస్టర్ లో ఉన్న బకాయిలు ఎన్ని బాకీ ఉన్నాయో డేట్ తో సహా చూపడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు". అదేవిధంగా కొందరు మీడియా సోదరులు వన్ సైడ్ గా కేవలం మల్లికార్జున్ అబద్ధపు మాటల పై ప్రచారాలు చేశారు. కానీ, వాస్తవాలు తెలుసుకోకుండా మా స్కూల్ పై పత్రికాలలో , ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్స్, యూట్యూబ్ ఛానల్ లో మా స్కూలు పై అసత్య ప్రచారాలు చేయడం బాధాకరం. మీడియా సోదరులు వాస్తవాలు తెలుసుకొని రాయాలని కోరుతున్నాము. మా స్కూలు పై ఇక పై అసత్య ప్రచారాలు వాస్తవాలు తెలుసుకోకుండా చేయవద్దని మీడియా సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాము. డ్యూ రిజిస్టర్ లో ఫీజు చెల్లించేటప్పుడు, ఫీజు చెల్లించిన ప్రతిసారి డ్యూ మారుతుందని పెన్సిల్ తో రాస్తాము, చివరగా స్కూల్ నుంచి వెళ్లేటప్పుడు మొత్తం ఫీడ్ చెల్లించిన వారికి మాత్రమే పెన్సిల్ తో రాసిన ఫీజ్ డ్యూ ని తోడ్పి పెన్ తో పేడ్ అని రాస్తాము అని గుర్తు చేశారు. ఒకవేళ మల్లికార్జున్ పూర్తి ఫీజు చెల్లించి ఉంటే పెన్సిల్ తో రాసి ఉండేది కాదు. అందుకే అప్పుడు బోనఫైడ్స్ తీసుకోలేదని గుర్తు చేశారు. ఇప్పుడు తన కూతురుకు బోనఫైడ్ ఉన్నత చదువులకు అవసరం కాబట్టి స్కూల్ వద్దకు వచ్చి బోనఫైడ్ అడగగా స్కూల్ యజమాన్యం తన పాత బకాయిలను కట్టవలెను అని గుర్తు చేయగా ఇంతలోనే అసభ్యంగా ప్రవర్తిస్తూ తనకు అనుకూలంగా ఉన్న మీడియా సోదరులకు ఆశ్రయించుకుని మా స్కూలు పై ఆ వాస్తవాలు బూడిద చాలటం చేశారు . మా పై నమ్మకంగా ప్రస్తుతం మా స్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ అవాస్తవ ప్రచారాలను నమ్మవద్దని కోరుతున్నాము. అని వికాస్ ఎక్సలెంట్ స్కూల్ యజమాన్యం పి. మధుసూదన్ రెడ్డి వివరాలు తెలిపారు.

## నీట్ పరీక్షను వేంటనే రద్దు చేసి మళ్ళీ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలి

**- ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వెంకట్ బాల్మూర్, కడ్తాల్ మండల అధ్యక్షుడు - శబ్బుద్దీన్.**




కల్వకుర్తి కడ్తాల్ జూన్ 24 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-నీట్ పరీక్ష పేపర్ లీకై విద్యార్థులకు అన్యాయం జరిగిన నేపథ్యంలో ఢిల్లీ లోని జనతార్ మంథర్ కేంద్రంలోని ఎన్.ఎస్.యు.ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌద్దరి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్. ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బాల్మూర్ మరియు కడ్తాల్ మండల్ అధ్యక్షుడు శబ్బుద్దీన్ మరియు నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షను వేంటనే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. విద్యార్థులందరు రాత్రింబవళ్ళు నిద్రలు తిండి మాని ఈ య్యొక్క పరీక్ష రాశారన్నారు. ఈ యొక్క నీట్ పరీక్ష పేపర్ లీక్ అయిన సందర్భంగా చాల వరకు పెద మధ్యతరగతి విద్యార్థులందరికీ తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన ప్రతి సారి తమ కల్లబొల్లి మాటలతో మోసాపూరితమైన హామీలతో విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. మెడికల్ పరీక్షల కోర్సులకు సంబంధించిన నీట్ పరీక్షలో చోటు చేసుకున్న అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కలిసి లక్షల విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. దీనికి ప్రధానమంత్రి మోడీ ని బాధ్యత వహించి ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల కోసం, నిరుద్యోగుల కోసం ఎన్.ఎస్.యు. ఐ యొక్క పూర్తి మద్దతు ఉంటుందని ఎల్లప్పుడూ వారి సమస్యల పై పోరాడుతోనే ఉంటామని అన్నారు.

## అధికారం ఉన్నప్పుడు అద్దె భవనాలు అధికారం పోయాక అభియోగాలు



కల్వకుర్తి కడ్తాల్ జూన్ 24 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల శంకుస్థాపన చేసి దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచిన విద్యార్థితుల భవిష్యత్తు గురించి ఆలోచన రానిది 10 రోజులలో పదవి ముగుస్తుందని రాజీనామాకు నా నాటకానికి తెరలేపి విద్యార్థితుల భవిష్యత్తులతో రాజకీయం చేస్తున్న కడ్తాల్ మండల జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మీకు గనక విద్యార్థుల భవిష్యత్తు పై చిత్తశుద్ధి ఉంటే గడిచిన 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కడ్తాల్ మండల కేంద్రంలో ఎందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయలేకపోయారు.కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఏర్పడి 8 సంవత్సరాలు అద్దె భవనాలలో గడుస్తున్న విద్యార్థుల భవిష్యత్తు ఆ రోజుల్లో గుర్తుకు రానిది బిఆర్ఎస్ పార్టీ అధికారం పోయాక ఇప్పుడు గుర్తుకొస్తున్నాయి.దాదాపు 2020 న కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ పాఠశాల శంకుస్థాపన చేసి 2024 వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పూర్తి చేయకుండా కపట ప్రేమను చూపిస్తున్నారు అని కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాంకుడవత్ రామచంద్రనాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కంబాలపల్లి రామకృష్ణ , మాజీ వార్డ్ నెంబర్ మంకీ శీను, అసంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మొహ్మద్ ఇమ్రాన్ బాబా, విజయ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోస్ రవి, రమేష్, శ్రీను, గండికోట మహేష్, శ్రీకాంత్, మహేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



నిర్మల్, జూన్ 24 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నీ మర్యాద పూర్వకంగా భేటీ అయిన శాసన సభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్.ఇటీవల జరిగిన కుంటాల ఎంపీపీ గజ్జరాం గారి పై పోలీసులు అక్రమ కేసు పెట్టడంతో సోమవారం కలెక్టర్ తో చర్చించారు. అనంతరం అదేవిధంగా నియోజకవర్గ సమస్యలపై అరగంటకు పైగా కలెక్టర్ తో మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో గ్రామాల్లో సమస్యలను వివరించారు. గుండెగాం పునరావాసం గురించి , మరియు సిరాల ప్రాజెక్టు ప్రారంభ పనుల గురించి, ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు, ఉపాధ్యాయుల ఖాళీలు, విషయమై మాట్లాడారు. వారితో కుంటాల, భైంసా మండల నాయకులు పెద్ద మొత్తంలో కలెక్టర్ ఆఫీస్ కి వచ్చారు.

## 200 యూనిట్ల ఉచిత కరెంట్ కావలసిన వివరాలు



కల్వకుర్తి జూన్ 24 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- 200 యూనిట్లు ఉచిత కరెంటు కు కావాల్సిన పత్రాల వివరాలు. 1)ప్రజా పాలనలో 6 గ్యారంటీ అప్లికేషన్ ఫామ్. 2) మీటర్ సర్వీస్ నెంబర్. 3) ఆధార్ కార్డ్. 4) రేషన్ కార్డ్. 5) గ్యాస్ పాస్ బుక్. 6) మొబైల్ నెంబర్ మొత్తం పేపర్లను జిరాక్స్ తీసుకొని జిరాక్స్ సెంటర్లో అప్లికేషన్ ఫామ్ నింపి మున్సిపల్ ఆఫీసులో ఇవ్వగలరు.

## జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లను పంపిణి చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు గాజుల రవి



వెల్గటూర్ జూన్ 24(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం కప్పరావుపేట గ్రామానికి చెందిన గాజుల రవి తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లను పంపిణి చేశారు. వెల్గటూర్ హై స్కూల్, కప్పరావుపేట ప్రైమరి స్కూల్ మరియు మొక్కరావుపేట ప్రైమరి స్కూల్ నందు సుమారు 100 మంది విద్యార్థులకు బ్యాగ్ లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి, దావుల లక్ష్మణ్, కూసా లక్ష్మణ్, మ్యాకల సంతోష్ ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ అభినందన సభ



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్24(నిజం చెపుతాం) ఉద్యోగ విరమన అబిన%శీ%ధన సభ కార్యక్రమా%శీ%లో పాల్గొన్న డా.పట్లోల్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బచ శ్రీనివాస్ గారి ఉద్యోగ విరమణ అభినందన సభ వేడుకల్లో పాల్గొన్న డా. పట్లొల్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ వారి వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు గుండు లక్ష్మణ్ , బొజి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు,పోచయ్య,తుకారాం తదితరులు పాల్గొన్నారు

## విద్య హక్కు చట్టాన్ని వెంటనే అమలు చేయాలి



ముధోల్, జూన్ 24(నిజం చెపుతాం )విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని బహుజన స్టూడెంట్ ఫెరడేషన్ ఆఫ్ ఇండియా (బి ఎస్ ఎఫ్ ఐ) నిర్మల్ జిల్లా అధ్యక్షులు టోక్రె సుజాత డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ... ఆర్ టి ఇ 2009 ఆక్ట్ ప్రకారం, ప్రైవేటు పాఠశాలల్లో పేద, బడుగు బలహీనవర్గాల పిల్లలకు 25% ఉచిత సీట్లు ఇవ్వాలి. లాభాలు ఆశించకుండా , స్కూల్ పిల్లలకి అకడమిక్ స్టేషనరీ అందించాలి. ఉధ్యోగులకి సరైన వేతనాలు అందించాలనీ అన్నారు. ఈ విషయాన్ని ముధోల్ మండల ఎంఈఓ దృష్టికి తీసుకెళుతూ బి ఎస్ ఎఫ్ ఐ తరపున వినతిపత్రాన్ని అందించామనీ అన్నారు.వెంటనే విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## పేదలకు, యాచకులకు1155 రోజులుగా అన్నదానం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**




వేములవాడ,జూన్ 24,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1155 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయంవద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కూతురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పత్తిపాక కవిత వెంకటేశం దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు, తోట రాజు, నంది సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 117 సర్వే నెంబర్లు గిరిజనే ఇతరులు కట్టిన ఇండ్లను తొలగించాలి

**- తుడుద్దబ్బా ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం**





చర్ల జూన్ 24( నిజం న్యూస్) లక్ష్మీ కాలనీ లో సర్వేనెంబర్ 117 లో గిరిజనేతరులు కట్టిన ఇండ్లను తొలగించాలని సోమవారం తాహసిల్దార్ ఎం శ్రీనివాస్ కు తుడుం దెబ్బ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వినతి పత్రానంద చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ కాలనీలోని సర్వేనెంబర్117 ప్రభుత్వ భూమిలో గిరిజనేతరులు నిర్మించిన ఇండ్లును తొలగించాలని అక్కడ ఆదివాసులు వేసుకున్న గుడిసెలకు హక్కు పత్రాలు కల్పించాలని ఏజెన్సీ ప్రాంతంలో రాజ్యాంగ చట్టాలు అయినటువంటి పీసా 1/ 70 ప్రకారం ప్రభుత్వ భూములపై ఆదివాసులకు అక్కులు కలిగి ఉంటాయని అన్నారు ఇట్టి విషయం పలుమార్లు రెవెన్యూ శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి ఫలితం దక్కలేదని ఆరోపించారు ఇకనైనా గిరిజనేతరు నిర్మించిన రేకుల షెడ్డు ను తొలగించి ఆదివాసులు వేసుకున్న గుడిసెలకు హక్కు పత్రాలు కల్పించాలని ఇంటి స్థలాలకి అట్టి 117 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిని ఆదివాసులకు ఇళ్ల స్థలాలకు పంచాలని గిరిజనేతరు వేసిన రేకుల షెడ్డు వేసిన వారిపై ఎల్.టి.ఆర్ కేసును నమోదు చేయాలని డిమాండ్ చేశారు గిరిజనేత్రులపై రెవెన్యూ శాఖ వారు చర్యలు తీసుకోకపోతే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న లక్ష్మీ కాలనీ గ్రామస్తులు పాల్గొన్నారు

# గార్లపాడు గ్రామానికి ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కి వినతి పత్రం

**- బహుజన సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంధం వంశీ**




బోనకల్ జూన్, 24 నిజం చెపుతాం బోనకల్ మండలం గార్లపాడు గ్రామానికి గత సంవత్సరం నుంచి ఆర్టీసీ బస్ సౌకర్యం ఆగిపోయింది. బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు.బోనకల్ నుండి గార్లపాడు మీదుగా ఖమ్మం పట్టణానికి పని కోసం కూలీలు ఖమ్మం వచ్చి జీవనం సాగిస్తున్నారు. అదేవిధంగా అనేకమంది విద్యార్థులు ఇంటర్, డిగ్రీ, పీజీ, ఖమ్మం పట్టణంలో చదువుకుంటున్నారు. బస్సు సౌకర్యం లేకపోతే చాలా ఇబ్బంది. పడుతున్నారు. సోమవారం గ్రీన్ వెన్స్ లో కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కనుక కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరినారు . ఈ కార్యక్రమంలో భాగంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబుర్ర ఉపేంద్ర సాహె , ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, మధిర నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంధం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి సావిత్రి అక్రమ భూ రిజిస్ట్రేషన్ ను ఖండిస్తున్నాం

**- టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**




భద్రాచలం జూన్ 24 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొనిజర్ల మండలం, గోపారం గ్రామానికి చెందిన గుర్రం రామకృష్ణ యొక్కతల్లి గుర్రం చంద్రమ్మ .డబ్ల్యు./గుర్రం సత్యం. మొత్తం భూమి 3.20 (మూడు ఎకరాల 20 కుంటలు). సర్వే నెంబర్ 60/2. దీనిలో ఎకరము20కుంటలు చిన్న కుమారుని పేరు వెంకటేశ్వర్లు పై రిజిస్టర్ అయినది. మిగిలిన రెండు ఎకరాల భూమిని,గుర్రం రామకృష్ణతల్లి గుర్రం చంద్రమ్మ మతిస్థిమితం లేకుండా ఉన్నప్పుడు ఆ రెండు ఎకరాల భూమిని కుమారుల సంతకం లేకుండా తన చెల్లెలు తుమ్మలపల్లి సావిత్రి అక్రమార్గాన, ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నది సోదరుల సంతకాలు లేకుండా తన సోదరి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోడాన్ని టిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందితుమ్మలపల్లి సావిత్రి, తన కొడుకు నరేష్ కలిసి గుర్రం రామకృష్ణ మతిస్థిమితం లేని తల్లిని ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు తీసుకొని వెళ్లి సోదరుల సంతకం లేకుండా అక్రమ మార్గంలో భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం పెద్ద క్రిమినల్ కేసుగా భావిస్తున్నాం .గుర్రం సత్యం పారికత్తులలో తన నలుగురు కుమారులు పేర్లు మాత్రమే చెప్పారు గానీ, ఎక్కడా తుమ్మలపల్లి సావిత్రి పేరు చెప్పలేదు. ఎప్పుడో పెండ్లయి అత్తగారింటికి వెళ్లిపోయిన తుమ్మల సావిత్రి మతిస్థిమితం లేని తల్లిని దొంగతనంగా తీసుకొని పోయి ఎమ్మార్వో ఆఫీస్ లో డబ్బులు పంచి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నది. తిరిగి ఆ భూమిని తనఅన్నగారైన గుర్రం రామకృష్ణ తిరిగి రిజిస్ట్రేషన్ చేయించాలి. రిజిస్ట్రేషన్ చేయించకపోతే హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారుతుమ్మలపల్లి సావిత్రి తన పేరు మీద దొంగతనంగా, అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తన అన్నగారైన గుర్రం రామకృష్ణ రెండు ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ గనుక చేయించకపోతే ఆదివాసీ మహిళలతో ఇంటిని ముట్టడించడమే కాకుండా, ఇందిరా పార్కు వద్ద ధర్నా చేసి ప్రభుత్వం చేత ఆ రెండు ఎకరాల భూమిని గుర్రం రామకృష్ణ స్వాధీనం చేస్తాము. ఇప్పటిదాకా మా పోరాటం ఆగదుఈ కార్యక్రమంలో గుర్రం రామకృష్ణ పెద్ద అల్లుడు దొడ్డపనేని నాగేశ్వరరావు, పెద్ద కుమార్తె వెంకటరమణ, చిన్న కుమార్తె రాయల సంధ్య పాల్గొనడం జరిగింది.

# అడ్మిషన్ల పేరుతో వేలల్లో వసూళ్లు

**- ప్రైవేట్ దోపిడీ ప్రభుత్వ నిబంధనలకు పాతర పట్టించుకోని విద్యాశాఖ అధికారులు.!**



కరకాగూడెం జూన్ 24 ( నిజం న్యూస్ ):- ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల దోపి డికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపార రంగంగా మార్చి అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు పాతరేసి అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల రూపాయల వసూళ్లు చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమం టున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విద్యాశాఖ అధికారులు తెలిపిన వివ రాల ప్రకారం కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో దాదాపు లక్షకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్ కోసం తల్లిదం డ్రులు ప్రభుత్వ విద్య కన్నా ప్రైవేట్ విద్య వైపే ఎక్కువగా మొగ్గు చూపుతు న్నారు. తమ తహతకు మించి ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు అడిగి నంత ఫీజులను చెల్లిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన నిర్వహ కులు దోపిడికి తెరలేపారు. పిల్లలకు అందిస్తున్న బోధన ఫీజు విషయం పక్కనపెడితే అడ్మిషన్ల పేరుతో వేల రూపాయలను ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశా లల్లో నూతనంగా చేరిక అయ్యే ఏ విద్యార్థి కూడా ఒక్క రూపాయి కూడా అడ్మిషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. కాని దీనికి విరు ద్ధంగా ఒక్కొక్క అడ్మిషన్కు రూ.2వేల నుండి 3వేల వరకు వసూళ్లు చేస్తున్నారు. ఈ దోపిడి పినపాక,మణుగూరు, పరిధిలో ఎక్కువగా ఉంది. కేంద్రంలో ఉన్న పాఠశాలలో ప్రధానంగా విద్యాసంస్థల యాజమాన్యాలు చదువు అంతంత మాత్రమే అంది స్తున్నా ఫీజులు మాత్రం కార్పోరేట్కు ధీటుగా వసూళ్లు చేస్తూ తమ విద్యాసంస్థలను ప్రతి విద్యా సంవత్సరం విస్తరిస్తున్నారు. పినపాక, మణుగూరు ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశా లల్లో యాజమాన్యాలు ప్రభుత్వం నుండి అనుమతులు పాఠశాల విద్యార్థులకు బోధన మాత్రం మరో చోట చెబుతున్నారు. ప్రభుత్వం నుండి పాఠ శాల అదనంగా ఫీజుల్లో వసూలు నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కళ్ల ఎదుటే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుపోతున్న పట్టించుకున్న నాధుడే లేదు. ఇది ఇలా ఉంటే 50 మంది విద్యార్థులు దాటితే సెక్షన్ కోసం విద్యాశాఖ నుండి తప్పనిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంది. సెక్షన్కు 45 మంది విద్యార్థులకు విద్యబోధన చేయాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యాశాఖకు కొంత మొత్తాన్ని చెల్లించడంతో పాటు అన్ని వసతులు విద్యార్థులకు కల్పించాలి. ఇలాంటివి ఏవి పట్టించుకోకుండానే అదనపు సెక్షన్లు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**పట్టించుకోని అధికారులు....**

నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ ( %చీూఖీ% ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్. స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి..!!ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల దోపిడి కళ్ల ముందే కనపడు తున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు పట్టిపట్టనట్లుగా వ్యవహ రిస్తున్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఏ రాజకీయ పార్టీ అధికా రంలో ఉంటే ఆ పార్టీ నేతలకు అంటకాగుతూ అధికారులు అడిగి నంత ఇస్తూ ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇచ్చే మాముళ్లతోనే వారి విద్యా సంస్థల వైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి వీరి దోపిడికి అట్టుకట్ట ప్రజలు కోరుతు న్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గోగు శ్రీనివాస్, మండల అధ్యక్షులు జిమ్మిడి రాహుల్, దుర్గం సురేందర్ ప్రసాద్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో చత్తా చాటిన బ్రిలియంట్ విద్యార్థులు



భద్రాచలం జూన్ 24 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక.నేడు ప్రకటించిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాల్లో రాష్ట్రస్థాయి లో 467/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో ఛత్తా చాటిన బ్రిలియంట్ విద్యార్థిని సి.హెచ్.దుర్గాభవాని, అలానే వి. వినాయక రిషి 450, బి. సంయుక్త 449, బి.ఐ పి.సి.విభాగంలో బి. నాగశ్వేత 403, బి. తేజస్విని 402, ఎస్.డి నీహ 398 మార్కులతో నిలిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో బ్రిలియంట్ విద్యార్థులునూటికి నూరు శాతం ఫలితాలను సాధించి తిరుగులేని ఆధిపత్యాన్ని చూపించారు. ఈ సందర్భం గా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కూడా స్టేట్ మార్కులు సాధించి జిల్లాకే తలమానికంగా బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ నిలిచేలా చేయాలని కాలేజీ కు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కొనియాడారు. ఒక్క ఇంటర్మీడియట్ లోనే కాకుండా నవోదయ ,సైనిక్ ,ఒలింపియాడ్, ఏకలవ్య వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల లో కూడా ర్యాంకులు సాధించేలా విద్యార్థులను తయారుచేస్తున్న ఏకైక విద్యాసంస్థ గాజిల్లాలో బ్రిలియంట్ విద్యా సంస్థ అని గర్వంగా చెప్పగలంఅని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి ఎన్ఆర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్న లిటిల్ ఫ్లవర్స్



భద్రాచలం జూన్ 24 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సోమవారం ప్రకటించిన ఇంప్రూవ్మెంట్ పరీక్ష ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు మరోసారి సత్తా చాటి రాష్ట్రంలోని అగ్రస్థానంలో నిలిచారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎంపీసీ విభాగంలో ఎండి సన తపస్సుము 468/470 మరో విద్యార్థిని బాజీ మోక్షిత 468/470. మరో విద్యార్థిని నలజాలలిఖిత468/470.మార్కులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మొదటి స్థానంతో పాటు స్టేట్ సెకండ్ ర్యాంకును కైవసం చేసుకున్నారు. అదేవిధంగా బైపీసీ విభాగంలో ఒంటెద్దు గ్లోరీ.438/440 మార్కులతో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లిటిల్ పేపర్స్ విద్యాసంస్థలు ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని అన్నారు.ఏకకాలంలో నలుగురు విద్యార్థినులు రాష్ట్ర సెకండ్ ర్యాంకును సాధించటం తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మొదటి స్థానం నిలబడటం ఒక లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలకే సాధ్యమని స్పష్టం చేశారు. గత నెలలో ప్రకటించిన ఎంసెట్ జేఈఈ నీట్ ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ అగ్రస్థానం నిలిచిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చే అత్యుత్తమ విలువలతో కూడిన విద్యను అందించడం చేతనే ఇంతటిఫలితాలుసాధ్యమవుతున్నాయని అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు ఇచ్చి అభినందించుటతో పాటు తల్లిదండ్రులను సత్కరించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

బోనకల్ జోన్ 24( నిజా చెపుతాం) ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల లో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచారు.నిన్న వెల్లడించిన ఫలితాల లో ఎంపీసీ.విభాగంలో వి.లిఖిత 449 మార్కులు, బైపిసి.విభాగం లో ఫీ.అభిరామ్ 413 , హెచ్ ఈ సి.విభాగం లో టి.నందిని 421 మార్కులు సాధించి మొదటి స్థానాల్లో నిలిచారు. ఇంకా. తమ కళాశాల విద్యార్థులు 416, 413, 411,410 408, 402వంటి అగ్రశ్రేణి మార్కులు సాధించడం పట్ల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తమ హర్షాన్ని తెలియచేసారు. ద్వితీయ సంవత్సరంలో 85 శాతం, ప్రథమ సంవత్సరంలో 85శాతం ఉత్తీర్ణత ను కళాశాల సాధించిందని ప్రిన్సిపాల్ నలిని తెలిపారు. 2024బి2025 విద్యాసంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నాయని వారు తెలిపారు.




# ఆదివాసి పోరాట యోధురాలు రాణి దుర్గావతి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ




భద్రాచలం జూన్24 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి పోరాట వీరవనితరాణి దుర్గావతివర్ధంతి సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ కాంప్లెక్స్ సోయం గంగులు ఆవరణంలో ఉన్న రాణి దుర్గావతి యొక్క విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాల అలంకరణ చేసి నివాళులు అర్పించిన ఆదివాసి తెగల నాయకులు ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ రాజకీయ నాయకుడు సోయం వీరభద్రం, సోయం చిన్నారి, సోయం నాగు ,ఇర్పా శ్రీను మరియు ప్రాంగణంలో సేంద్రీయ కూరగాయలు అమ్ముతున్న ఆదివాసి వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ తెగల జాతీయ సమన్వయ నాయకుడు సోయం కన్నా రాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఆదివాసి మహిళల సాధికారిక కోసం ఆదివాసి పోరాట యోధురాలు అయినటువంటి రాని దుర్గవతి విగ్రహాన్ని ఆదివాసి సాంస్కృతిక సమ్మేళనం పేరుతోటి జాతీయస్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించి సుమారు ఆదివాసి 9 తెగల సాంస్కృతిక బృందాలతో ఈ యొక్క విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని ఈ సందర్భంగా గుర్తుచేయడం జరిగినది. ఆదివాసి హక్కులు చట్టాలు మరియు ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకుంటూ ఆదివాసి పోరాట వీరులను స్ఫూర్తిగా తీసుకొని జాతి అస్తిత్వం కోసం ప్రతి ఒక్కరు నిస్వార్థంగా తమ తమ పరిధిలో పోరాటం చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఆర్టీసీ అవుట్ గేట్ యూనియన్ స్టాండ్ సమస్యల పై వినతి పత్రాన్ని అందజేసిన

**- శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు**




భద్రాచలం జూన్ 24 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ అవుట్ గేట్ యూనియన్ వారు స్టాండ్ సమస్యల పై ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎస్కే. అజీమ్ కలిసి వినతిపత్రాన్ని భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అందజేశారు. వెంటనే స్పందించిన వెంకట్రావు సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలని తెలిపారుఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంబోతుల రాజీవ్, అరికెల తిరుపతిరావు,గాడి విజయ్, ఆటో యూనియన్ సభ్యులు రమేష్, చంటి, వినోద్, సైదులు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ ముందు రేపు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్**





భద్రాచలం జూన్ 24 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రేపు (జూన్ 25న) జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు కాపుల రవి అధ్యక్షతన జరిగిన సభలో గ్రామపంచాయతీ కార్మికుల ఉద్దేశించి ఏ.జే .రమేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహించిన సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను నేడు కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా నేటికి కార్యాచరణకు పూనుకోలేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, గ్రామపంచాయతీ కార్మికులతో మల్టీ పర్పస్ పని విధానాన్ని తీసుకువచ్చే జీవోను రద్దు చేయాలని, పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, 5 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కోరుతూ జూన్ 25వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సిఐటియు నాయకులు నకిరికంటి నాగరాజు, పి సంతోష్ కుమార్, పంచాయతీ కార్మికులు చెన్నకేశవులు, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రెయిన్ పనులను ప్రారంభించిన జడ్పిటిసి పత్తి నాయక్



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 24(నిజం న్యూస్ ) చెరువుకొమ్ము తండ గ్రామపంచాయతీ శివారులో ఉన్న బోడతండ లో. 15%ష్ట్ర% ఫైనాన్స్ లో జిల్లా పరిషత్ నిధులలో 3లక్షల వ్యయంతో సైడ్ డ్రెయిన్ నిర్మాణం పనులలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బోడ బద్దు నాయక్ హరిశంకర్.బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ కోర్ర హరిసింగ్.మోహన్. వెంకన్న సుమన్ బద్రు.తదితరులు పాల్గొనడం జరిగింది..

## రైతులకు ఇచ్చినమాట నిలబెట్టుకున్న కాంగ్రెస్



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 24(నిజం న్యూస్ )ఎన్నికల హామీల్లో భాగంగా 2లక్షల రునమాఫీ కి ప్రక్రియ మొదలుపెట్టి మాటయిచ్చినట్టుగానే ఆగస్టు 15నా రుణాలు మాఫీ చేస్తున్న తరుణంలో ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే దొంతి.మాధవరెడ్డి చిత్రపటాలకు గ్రామ పార్టీ అద్యక్షులు వట్టే.తిరుపతి రెడ్డి అద్వర్యంలో పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందే.వెంకటేశ్వర్లులు,పెరుమాండ్ల.మల్లారెడ్డి,కాసాని.రమేష్,వట్టే.శ్రీనివాస్ రెడ్డి,పెరుమాండ్ల.సుదర్శన్ రెడ్డి,బల్గురి.నరేందర్ రెడ్డి,పోలాటి.గణపతి రెడ్డి,కుంట తిరుపతి,బిల్లపాటి.రాంరెడ్డి,పులి.సారయ్య తదీతరులు పాల్గొన్నారు

## జులై 7న మాదిగల ఆత్మ గౌరవ కవాతును జయప్రదం చేయండి


**- వెంకటాపురం మండలం ఎమ్మార్పీఎస్ ఇంచార్జి వావిలాల సాంబశివరావు మాదిగ.**



వెంకటాపురం జూన్/24, నిజం న్యూస్ ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మండల కేంద్రంలోని ఎస్సీ మర్రిగూడెం గ్రామంలోని ఆర్సియం చర్చ్ ఆవరణలో యామర్పిస్ నాయకులు సమావేశమై మాట్లాడుతూ జూలై 7న జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి అని మహాజన నేత మన్య మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు యమర్పిస్ 30 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆవిర్భవ దినోత్సవం కార్యక్రమాన్ని లక్షలాదిమంది మాదిగల తో మాదిగల ఆత్మగౌరవ కవాతు మరియు బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభను జయప్రదం చేయటంలో భాగంగా అన్నగారి ఆదేశానుసారం ములుగు జిల్లా నూగుర్ వెంకటాపురం మండల ఇంచార్జ్ వావిలాల సాంబశివరావు మాదిగ, వెంకటాపురం మండల అధ్యక్షుడు తోకల శివ మాదిగ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కోగిల ఆనంద్, ఎమ్మార్పీఎస్ సీనియర్ కోకిల మల్లికార్జున, ఎంఎస్పి మండల అధ్యక్షుడు యాసం మహేష్, గ్రామ అధ్యక్షులు అడ్డూరి నరసింహారావు , ఉపాధ్యక్షులు చెన్నం చింటూ, ప్రధాన కార్యదర్శి కోకిల రాజు, కార్యదర్శి మంతెన తరుణ్ మరియు ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బ్యాంకుల ద్వారా రైతులకు పంట రుణాలు అందించాలి

**- రుణమాఫీ తక్షణమే ప్రకటించాలి**
**- ఏఐకేఎఫ్ , ఎంసిపిఐ %ఖ% యు %ం% డిమాండ్**




చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 24(నిజం న్యూస్ )ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని రైతులు ఆరు కాలం కష్టించి అష్ట కష్టాలక రైతాంగం పంట పండిస్తే ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులు వద్ద తెచ్చిన పెట్టుబడి అధిక వడ్డీకి సరిపోవడంలేదని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ ( ఏఐకేఎఫ్ ) ఎం సి పి ఐ ( యు ) చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు .పంట వేసిన ప్రతి రైతుకు పంట రుణం అందించాలని డిమాండ్ చేస్తూ 24 - 6 - 2024 రోజున చెన్నారావుపేట తాసిల్దార్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా జన్ను రమేష్ ,మాట్లాడుతూ ప్రభుత్వం రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేసి కొత్తగా రుణాలు ఇస్తామని ప్రకటించిందని , కానీ ఆచరణలో అది ఇప్పటివరకు ఎక్కడ బ్యాంకులో పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు .పంట వేసిన ప్రతి రైతుకు , కౌలు రైతులతో సహా ఎస్ ఎల్ బి సి ,స్టేట్ లెవెల్స్ బ్యాంకర్స్ కమిటీ ఆదేశాల ప్రకారం , స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు అలాగే చెన్నారావుపేట పాపయ్యపేట గ్రామాల శివారు లో శుద్ధ రేవుల ,తుంగబంధం వాగుపై వంతెన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఈ యొక్కప్రాంతం రైతుల భూములు 600 ఎకరాలు ఉన్నాయి రంగాపురం వరకు వ్యాపించి ఉన్నాయని అధిక వర్షాలు పడితే వాగు ఉదృతంగా ప్రవహించడం వల్ల రైతులు 40 కిలోమీటర్లు తిరిగి ప్రయాణం చేస్తున్నారని అన్నారు తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను సాంబయ్య అచ్చా నాయక్ గోరేమియా తదితరులు పాల్గొన్నారు

# క్వాటర్ సీసాల ధర నిర్ణయించిన ప్రభుత్వం... స్కూల్ ఫీజు బుక్స్ ధర నిర్ణయించడంలో విఫలం

- బయట మార్కెట్లో కొన్న పుస్తకాలకు నో పర్మిషన్.
- జిల్లాల్లో అధికారుల పర్యవేక్షణ కరువు.
- ఏకశిల పుస్తకాల గది సీజ్ ఓకే... కానీ. చర్యలేవి...?
- నిబంధనలు పాటించని ప్రవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి
- ప్రైవేట్ స్కూల్లో దోపిడీని అరికట్టాలి.
- పర్మిషన్ లేకుండా పుస్తకాల అమ్ముతున్న వారి గుర్తింపును రద్దు చేయాలి
- విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాలి
- సర్కారు మారిన, విద్యవ్యవస్థలో కనిపించని మార్పు
- ఎల్. కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అధిక ఫీజులు
- ఆదేశాలకే పరిమితమైన డీఈఓ ను సస్పెండ్ చేయాలి
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్





దేవేందర్

- ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ.

మహబూబాబాద్ బ్యూరో జూన్ 24 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ విద్యా సంస్థలలు, పాఠశాల ఆవరణలో జోరుగా అమ్మకాలు తెర లేపరనీ పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు తెరుచుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రవేట్ విద్యా సంస్థలు విద్యార్థులు తల్లిదండ్రులకు పాఠ్య పుస్తకాలు కొనాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా తల్లిదండ్రుల ఫోన్లోకు మెసేజ్లు యజమాన్యం వారు పంపిస్తున్నారు. పాఠ్య పుస్తకాలు కొనుగోలు చేయాలని, జిల్లాలో యదాయచ్చుగా పాఠ పుస్తకాల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న విద్యాశాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు దీనికి కారణం ముందే వారికి మామూలు ముట్టాయి అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. కానీ మహబూబాబాద్ జిల్లా లో కొన్ని పాఠశాలలో నర్సరీ విద్యార్థుల పుస్తకాలు 5000/- నుంచి 10000/- రూపాయల వరకు అమ్ముతున్నారు అంటే పేద విద్యార్థులు తల్లిదండ్రులు ఎలా కొనుగోలు చేస్తారు అని ప్రశ్నించారు. ఐదు నుంచి పదోవ వరకు విద్యార్థులకు పుస్తకాలు 10000/- నుండి 20000 వేల వరకు అమ్మకాలు జరుపుతున్నారు.. పాఠ్య పుస్తకాలపై ఒక ధర ఉంటే అమ్మకాలు మాత్రం మరో ధరకు అమ్మకాలు జరుపుతున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు గత సంవత్సరం నుంచే వ్యాపారం మొదలు పెట్టారు. వీటిని చూసే విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని తెలిపారు. వెంటనే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పాఠ్యపుస్తకాలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పాఠశాల ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని అన్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ. ఏటూర్ నాగారం జూన్ 24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు.ప్రధానంగా గురుకులంలో సీట్ల కోసం అభ్యర్థన, సీఆర్టీ ఔట్సోర్సింగ్ ఉద్యోగాల బదిలీలు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ సమస్యలు మరియు పని అమలుకు సంబంధించిన బిల్లుల పిటిషన్లు ఉన్నాయి. మొత్తం 71 దరఖాస్తులు అందాయి, వాటిలో కొన్ని1. ముస్మి గ్రామ పంచాయితి కోతగూడ మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందినా బానోతు దేవేందర్ 5 సిసి రోడ్లు మంజూరి చేసి సహకరించగలరని నా యొక్క మనవి అని దరకాస్తు చేసినారు. 2. ముస్మి గ్రామా పంచాయతి కోతగూడ మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందినా బానోతు రవీందర్ వ్యవసాయ భూముల కి మట్టి రోడ్డు మంజూరి చేసి సహకరించగలరని దరకాస్తు చేసినారు.3. ముస్మి గ్రామా పంచాయితి కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందినా బానోతు దేవేందర్ అన్నోతు రాములు పొలం (పి.ఆర్ రోడ్ నుండి గట్టి రామయ్య పొలం వరకు గ్రావెల్ రోడ్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.4. ముస్మి గ్రామా పంచాయితి కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందినా బోతు రవీందర్ బోత్తకుంట నుండి ఈసం సమ్మయ్య శేలక వరకు గ్రావెల్ రోడ్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.5. ముస్మి గ్రామా పంచయతి కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందినా బానోతు రవీందర్ మిస్మి చెరువు కాలువ (పి.ఆర్) రోడ్ నుండి లింగం కుంట వరకు గ్రావెల్ రోడ్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.6. ముస్మి గ్రామా పంచాయితి కొత్తగూడ మండలమ మహబూబాబాద్ జిల్లా కి చెందినా బానోతు రవీందర్ పులుసం జలేందర్ శేలక నుండి పులుసం వెంకటేశ్వర్లు శేలక వరకు (గ్రావెల్) రోడ్ నిరమాణం మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.7. వెంకటాపూర్ మండల్ ములుగు జిల్లా కి చెందినా గండం తిరుపతి వర్క్ కాంట్రాక్టర్ ప్రాజెక్ట్ నగర్ నందు 100 మీటర్స్ సిసి రోడ్ వర్క్ పూర్తి ఆయనది



కావున దానికి సంబందించిన బిల్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.8. పోడెం శోభన్ డివిజన్ అధ్యక్షులు ములుగు జిల్లా సర్వాయ్ సారలమ్మ గుడి పెయింటింగ్ మరియు సర్వాయి బుట్టిగూడెం రోడ్ మైనర్ రిపేర్ చేసిన బిల్లు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.9.వాట్టం నర్సింగ రావు ములుగు జిల్లా వారు ఎస్టీఓ ఆఫీస్ మరియు ఐటిడిఎ గోడం ను చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం చేయట గూర్చి దరకాస్తు చేసినారు.10. శంకరాజు పల్లి గ్రామం ఏటూర్ నగరం మండలం ములుగు జిల్లా కి చెందిన గ్రామస్తులు బొల్లె సమ్మయ్య, గడ్డం పెద్ద బాబు చింత నాగేశ్వర్ రావు మరియు ఇతరులు శంకరాజు పల్లి గ్రామం లో పూర్వం నుండి నివసిస్తున్న ఆదివాసి గిరిజన వంద కుటుంబాలకు పై బడి ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఎఫ్ ఆర్ సి గ్రామా సభ తీర్మాన ద్వార ఇంటి స్థలాలు కేటాయించుట గూర్చి దరకాస్తు చేసినారు.11. గుమ్మడి దొడ్డి గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందినా పాయం కనకయ్య తనది పేరు పాపయ్య సుమారు పది సంవత్సరాల నుండి పట్టా ధర పాస్ పుస్తకాలు ఇవ్వడం లేదు దయ చేసి నాకు పట్టా పాస్ బుక్ ను మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.12. గుమ్మడి దొడ్డి గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందినా పాయం గౌరమ్మ రాందాస్ గొల్లపురం గ్రామం నందు సర్వే నెంబర్: 16/2 లో 2.70 సెట్లు పట్టా భూమి కలదు అట్టి భూమి కి పట్ట పాస్ బుక్ మంజూరి చేయగలరని దరకాస్తు చేసినారు.13. బొమ్మనపల్లి గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందినా తాటి బాబు రావు తండ్రి పేరు రామయ్య పట్టా పాస్ బుక్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.14. ఉస్మి గ్రమామం కోతగూడ మండలం మబుబాబాద్ జిల్లా కి చెందినా ధనసరి సరోజినీ భర్త తిరుపతి ప్రభుత్వ శాకలో టీచింగ్ లేదా నాన్ టీచింగ్ పోస్టు లో కాంట్రాక్టు బేసిక్ లేదా అవుట్ సోర్సింగ్ ప్రాతిపదిక ఉపాది కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.15. కాత్రపల్లి గ్రామం శాయం పేట మండలం హనంకొండ జిల్లా కి చెందిన మొట్లపెల్లి వసంత తండ్రి మల్లేష్ కాంట్రాక్టు వర్కర్ గా నియమించుట గూర్చి దరకాస్తు చేసినారు.16. నర్సాపూర్ పీఏ తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చెందిన నాలు కృష్ణ టీటీడబ్ల్యూఆర్ఎస్ లో 6వ తరగతి లో అడ్మీషన్ బదిలీ గురించి దరకాస్తు చేసినారు.17. శేంద్రు తండ కర్లపల్లి గ్రామం గోవిందరావు పేట మండల ములుగు జిల్లా కి చెందినా బానోతు రవి తండ్రి రామచంద్రు మా అబ్బాయి కి ఇంచెర్ల గురుకుల పాటశాల లో సీటు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.18. కోయ వీరాపురం గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందిన కోరం రాజశ్రీ తండ్రి బాబు రావు కాలేజి లో జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.19. కోపుసురు గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందిన కొక్కెం కవిత భర్త సతి బాబు గారు ఇంచెర్ల స్కూల్ లో 5వ తరగతి సీటు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.20. చెందరు తండ గ్రామం గోవిందరావ్ పేట మండలం ములుగు జిల్లా కి చెందినా గుగులోతు ముకేష్ తండ్రి రాజ రామ్ 6వ తరగతి సీటు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.ఈ కార్యక్రమంలో శ్రీ వై.పోచం డిప్యూటి డైరెక్టర్ ఏటూర్ నాగారం గారు టివిఆర్ దామోదర స్వామి ఏవో డిటి అనిల్ , డిటి వెంకన్న , ఎం ఆర్ ఈ జి యెస్ రాజ్ కుమార్ మరియు వివిధ భాగాల సిబ్బంది గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)24 జూన్ నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని వచ్చిన దరఖాస్తులను డిజిటలైజ్ చేయాలి. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలేక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (20), ఉద్యోగాలకు సంబంధించినవి (04), 2 బి హెచ్ కే (01),ఇతర శాఖలకు సంబంధించినవి (20), మొత్తం (45) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్సి.హెచ్.మహేందర్ జి , ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరతగతిన వాటికి పరిష్కార



మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీ దారులకు అందరికీ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎవరు అధైర్య పడకూడదని తెలిపారు. జిల్లా పరిపాలన గ్రామస్థాయి వరకు చేరడం లో పంచాయతీరాజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు.గ్రామాల్లో ఉండే స్థానిక వనరులను గుర్తించాలని , మహిళలకు యువతకు జీవనోపాధి కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వరదల నేపథ్యంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు రెండు బోట్స్ వచ్చాయని వాటిని వెంటనే పరీక్షించి ట్రయల్ రన్ నిర్వహించాలని అగ్నిమాపక శాఖ అధికారులను, మండలాల వారీగా రహదారుల పరిస్థితులపై వాటి స్థితిగతులపై నివేదిక సమర్పించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి ఎమ్ హెచ్ ఓ అప్పయ్య, విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర , సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి , మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డి సి ఓ సర్దార్ సింగ్, మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, ఎల్ డి ఎం రాజ్ కుమార్, 9 మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పూరి ఇల్లు దగ్ధం

**- సుమారు పది లక్షల ఆస్తి నష్టం**
**- కట్టుబట్టలతో రోడ్డు మీద పడ్డ బాధిత కుటుంబం..**
**- కోట్య తండా గ్రామపంచాయతీ పరిధిలో చోటు చేసుకున్న ఘటన**





డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 24 (నిజం న్యూస్ ) ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో పూరీ ఇల్లు పూర్తిగా దగ్ధమై సుమారు రూ. పది లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ హృదయ విదారక సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కోట్యతండ గ్రామపంచాయతీ పరిధిలోని జాల్ తండాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. జాల్ తండా కు చెందిన మాలోతు గణేష్, సేల దంపతులు వారి పూరి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనుల నిమిత్తం కుటుంబ సభ్యులంతా వెళ్లారు. వారి ఇంటికి ఉన్న విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి తగలడంతో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయి. ఈ మంటలు పూరి గుడిసెకు ఉవ్వెత్తున అంటుకొని మంటలు వ్యాపించాయి. ఈ మంటల్లో ఇటీవల కొనుగోలు చేసిన భూమి సంబంధించిన ఇంట్లో బీరువాలో నిల్వ ఉంచిన రూ.2.75 లక్షల రూపాయల నగదు తో పాటు రెండు తులాల బంగారం, 70 తులాల వెండి, ఫ్రిడ్జ్, కూలర్, కలర్ టీవీ, నాలుగు క్వింటాల బియ్యం, బట్టలు, డబల్ కాట్ మంచం, రెండు సింగిల్ కాట్ మంచాలు, ఇటీవల కొనుగోలు చేసుకున్న రూ .77 వేల విలువైన 65 మిర్చి ప్యాకెట్లు , తమ ఇద్దరు కుమారుల హాస్టల్ కు పంపించేందుకు కొనుగోలు చేసిన



పుస్తకాలు మంటల్లో పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో సుమారు పది లక్షలు ఆస్తి నష్టం వాటిలినట్టు బాధిత దంపతులు గణేష్, సేల బోరున విలపించారు. ఇంట్లో సామాగ్రి పూర్తిగా దగ్ధమై కట్టుబట్టలతో నడిరోడ్డు రోడ్డు మీద పడ్డామని బాధితులు కన్నీటిపర్వంతమయ్యారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత దంపతులు వేడుకున్నారు.

# మహేశ్వరంలో కొనసాగుతున్న ఫీడర్ సర్వే

**- విద్యుత్ ఏఈ చక్రపాణి.**



మహేశ్వరం, జూన్ 24 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం మండల కేంద్రంలో విద్యుత్ ఏఈ చక్రపాణి ఆధ్వర్యంలో 11 కే వీ, 33 కేవీ ఫీడర్ సర్వేలు కొనసాగుతున్నాయి. నేటి నుండి జరిగే ఫీడర్ సర్వేలో మహేశ్వరం లోని విద్యుత్ అధికారులు రెండు గ్రూపులుగా ఏర్పడి విద్యుత్ ఫీడర్ల సర్వేలు నిర్వహిస్తున్నట్లు ఏ ఈ చక్రపాణి తెలిపారు. ఈ ఫీడర్ సర్వే వల్ల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఫీడర్ సర్వేలో విద్యుత్ స్తంభాలు గాని, వైర్లు గాని ఎటువంటి సమస్యలు ఉన్న వాటి నన్నింటిని డాటా లో ఎంట్రీ చేసి సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు వీలు పడుతుందని ఆయన అన్నారు. ఏ ఒక్క చిన్న సమస్య ఉన్న వాటన్నింటిని డాటా ఎంట్రీ నిర్వహించి సమస్యను అధిగమించేందుకు అనుకూలంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ భార్గవ్, లైన్ ఇన్స్పెక్టర్ కుమార్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మాడ్గుల జూన్ 24 (నిజం చెపుతాం): ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఇటీవల ఏకకాలంలో రెండు లక్షల ఋణమాఫీ చేస్తామని ప్రకటించారు.ఈ సందర్భంగా మాడ్గుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో రేవంత్ మిత్రమండలి నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,మాజీ ఎంపీటీసీ దేవయ్య గౌడ్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మక్తాల కృష్ణయ్య గౌడ్,లక్ష్మణాచారి,వార్డు మెంబర్ అన్నేపాక కిరణ్,రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్,మేడం నరసింహ,కురుమ సంఘం అధ్యక్షుడు ఎమ్మె బీరయ్య,పూసల రమేష్,ఎమ్మె శ్రీను,కాసాని మల్లేష్ గౌడ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శ ఆర్థిక సహాయం అందజేత

**- కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్..**



మాడ్గుల జూన్ 24 (మెట్రో న్యూస్):మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామానికి చెందిన పెంటమల జంగమ్మ ఇటీవల మృతి చెందినాది.విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్ మృతురాలి కుటుంబాన్ని సోమవారం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పరామర్శించి 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబరు కట్ట మైసయ్య,బోదాసు, శ్రీశైలం, కల్పన,రమేష్, జంగయ్య,కృష్ణయ్య, యాదయ్య, లక్ష్మయ్య,వెంకటయ్య, పెద్దయ్య, అంతయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బాగా చదవాలి.. తల్లి దండ్రులు గర్వపడేలా ఎదగాలి

**- కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**
**- ఘనంగా ప్రారంభమైన శ్రీ వాగ్దేవి హై స్కూల్**





జిన్నారం జూన్ 24 (నిజం చెపుతాం)విద్యార్థి దశ నుంచే బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తిలో నూతనంగా ఏర్పాటుచేసిన వాగ్దేవి హై స్కూల్'ను కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థి దశనుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు పాఠశాల యజమాన్యం తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యాసంస్థను ఏర్పాటు చేసిన చైర్మన్ ఉదయభాస్కర్ రెడ్డి చంద్రారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం కౌన్సిలర్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి , రమణారెడ్డి, ఉపాధ్యాయులు హరికృష్ణ రెడ్డి, వెంకట్ రావు, ప్రభు కుమార్ , శ్రీనివాస్ రావు, జావీద్, నాగబాబు, ఉమామహేశ్వర్, సింహాచలం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూప్ రుణాల్లో దాగున్న లోగుట్టు..!

**- చదువు లేని మహిళలు మోసానికి గురవుతున్నారా..?**
**- మన శ్రీనిధి యాప్ నిర్లక్ష్యానికి గల కారణం..?**
**- తెర వెనుక కుంభకోణం దాగుందా..?**
**- అసలు సూత్రధారులేవరు..?**



సంగారెడ్డి జూన్ 24 (నిజం చెపుతాం)మహిళా సాధికారత జరిగిన రోజే దేశం సుభిక్షంగా ఉంటుంది..!రాజ్యాధికారంలో మహిళలకు ప్రాధాన్యత పెంచాల్సిన అవసరం ఎంతో ఉంది..!ఇవన్నీ జరగాలంటే మహిళలు క్షేత్రస్థాయిలో అభివృద్ధి పదాన నడిచిన రోజే మేధావులు కన్న కలలు నిజమవుతాయి..!ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు..!మహిళలు ఇంట గెలవాలంటే ఆ ఇంటి స్థితిగతులు,ఆర్థిక వ్యవస్థ ఆ ఇంటి మహిళ చేతిలో ఉన్న రోజే దేశంలోని ప్రతి ఇల్లు ఆర్థిక పరిపుష్టితో ముందుకు సాగుతుంది..! అందుకే దేశంలోని ప్రతి గ్రామంలో 10 నుండి 15 మంది మహిళలను ఒక తాటిపైకి తెచ్చి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పావలా వడ్డీతో పాటు నాలుగు రకాల రుణాలను పంపిణీ చేస్తూ మహిళల్లో నూతన ఉత్సాహం నింపింది..! అయితే ఇది ఇలా ఉంటే సంగారెడ్డి జిల్లాలో ఇంచుమించుగా 18 వేల పై చిలుకు మహిళా సంఘాలు ఉన్నాయి..!ఇందులో సుమారు రెండు లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు..! ఇవి పేరుకే స్వయం సహాయక సంఘాలు కానీ స్వయం నిర్ణయాధికారం మాత్రం వారి చేతుల్లో లేదు..!అయితే డ్వాక్రా రుణాల్లో భాగంగా సువిధ,ప్రగతి,అక్షయ, సౌభాగ్య,ఐశ్వర్య పేర్లతో రుణాలు ఇస్తుంటారు..! తీసుకున్న రుణాలను ఆ సంఘాల మహిళలు తిరిగి చెల్లిస్తుంటారు..!అయితే ఇక్కడ అధిక మొత్తం వసూళ్లు చేస్తూ తెరవెనుక బాగోతం నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి..!డ్వాక్రా సంఘాల రుణాల తిరిగి చెల్లింపు వ్యవహారం..! శ్రీనిధి యాప్ యాప్ నిర్లక్ష్యం పై జనకేతనం విశ్లేషణాత్మక కథనం..! జిల్లాలోని గ్రూపుల్లో ఒక్కొక్క గ్రూపులో 10 మంది సభ్యులు ఉంటారు. అయితే వీరికి పొదుపు,బ్యాంకు,వెలుగు,శ్రీనిధి పథకం కింద రుణాలు ఇస్తుంటారు.ఈ రుణాలు తిరిగి చెల్లింపు వ్యవహారం కొన్ని రుణాలకు 48 నెలల వాయిదాలు కట్టాల్సి ఉండగా మరికొన్ని రుణాల 42 నెలలు వాయిదాల పద్ధతిలో చెల్లింపు వ్యవహారం ఉంటుంది.అయితే అసలు మర్మం ఇక్కడే దాగి ఉంది.ఈ గ్రూపుల్లో ఉన్న మహిళల్లో చాలామంది నిరక్షరాస్యులు కావడం వల్ల ఆ గ్రూపు లీడర్లు ఆయా సభ్యుల మాయకత్వాన్ని,నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని 42 నెలలకు బదులు 48 నెలల వాయిదాలు చెల్లించుకుంటున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి..?ఈ వ్యవహారం జిల్లా వ్యాప్తంగా ఇంచుమించుగా అన్ని గ్రామాల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..!అయితే తీసుకున్న రుణాలను గ్రూపు సభ్యులు సిస్టం ద్వారా కట్టాల్సి ఉంటుంది. కానీ నిరాక్షరాస్యత కలిగిన మహిళలు అవగాహన లేకపోవడంతో ఆయా గ్రూపు లీడర్లకు తీసుకున్న రుణాల చెల్లింపు వాయిదాలను చెల్లిస్తున్నారు.ఈ లీడర్లు విలేజ్,ఆర్గనైజేషన్,మేటర్ (వి.వో.ఏ) లకు చెల్లించి బ్యాంకుల్లో జమ చే ఇస్తున్నారు అయితే ఇక్కడ అసలు విషయం గ్రూప్ లీడర్ వి.వో.ఏ మధ్యనే ఏదో మరువం దాగి ఉంది అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మన శ్రీనిధి యాప్ నిర్రక్ష్యానికి గల కారణం..?అయితే గ్రూపుల్లో ఉన్న మహిళలకు మన శ్రీనిధి యాప్ గురించి వివరించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉంది.ఈ బాధ్యత గ్రూప్ లీడర్,వి.వో.ఏ ల బాధ్యత ఈ యాప్ గురించి గ్రూపు మహిళల్లో అవగాహన కల్పించాలి.ఈ యాప్ ద్వారా వారు తీసుకున్న రుణాలకు సంబంధించిన సంక్షిప్త సమాచారం అందులో ఉంటుంది.దాని ద్వారా గ్రూపు సభ్యులు రుణాలను చెల్లించుకుంటూ మోసానికి గురికాకుండా ఉండే ఆస్కారం ఉంది. కానీ గ్రూప్ లీడర్,వి.వో.ఏ లు గ్రూపు మహిళలను చైతన్య పరచడంలో కావాలనే నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే గ్రామా,మండల,జిల్లా స్థాయి గ్రూపు లీడర్లకు అధిక బాధ్యతలు ఉండటంతో కొంత నిర్లక్ష్యం జరుగుతున్నట్లు తెలుస్తుంది.ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అసలు గ్రూపుల్లో జరుగుతున్న వ్యవహారం ఏమిటి.?మన శ్రీనిధి యాప్ గురించి గ్రూపు సభ్యులు ఎందుకు అవగాహన కల్పించడం లేదు.?ఈ వ్యవహారాలపై క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతో ఉంది.దీనివల్ల నిరక్షరాస్యత కలిగిన అమాయక మహిళలు మోసానికి గురికాకుండా ఉండే అవకాశం ఉంది.అధిక బాధ్యతతో సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారా..?శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ కు రెండు లేదా మూడు మండలాలు కేటాయించడం ద్వారా గ్రామస్థాయిలో వీరు పర్యవేక్షణ చేయలేకపోతున్నట్లు తెలుస్తుంది.ఒకవేళ ఇదే శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ కు ఒకే మండలం కేటాయిస్తే ఎలాంటి మోసాలు జరిగే ఆస్కారం ఉండదన్న అభిప్రాయం గ్రూపు సభ్యుల్లో ఉంది. ఇక్కడ అసలు విషయం గ్రూప్ లీడర్,వి.వో.ఏ లు ఒక అవగాహన తోనే కావాలన్న ఉద్దేశంతో సమస్యను పక్కదారి పట్టిస్తున్నట్లు తెలుస్తుంది.ఈ వ్యవహారంపై అసిస్టెంట్ మేనేజర్ కు సమాచారం ఉన్నా అధిక బాధ్యతతో ఏమీ చేయలేని పరిస్థితి..! సమస్య పరిష్కారానికి గ్రూపు మహిళల్లో అవగాహన కల్పించాలి అని కొందరు గ్రూప్ సభ్యులు అంటున్నారు. మన శ్రీనిధి యాప్ గురించి వివరించి గ్రూపు మహిళల మొబైల్ ఫోన్లలో మన శ్రీనిధి యాప్ ను డౌన్లోడ్ చేయించాల్సి ఉంటుంది. ఇక్కడ అసిస్టెంట్ మేనేజర్ కు కేటాయించిన బాధ్యతలో వారికి తోడుగా మరికొందరిని కేటాయిస్తే గ్రూపు మహిళల్లో ఒక్క రూపాయి నష్టపోకుండా ముందుకు సాగుతారు.గ్రూపుల్లో పొందే నాలుగు రకాల అప్పుల ద్వారా ఆయా కుటుంబాలు అభివృద్ధి పదాన సాగే ఆస్కారం ఉంది.పేదరికం నిర్మూలన జరగాలంటే మహిళల్లో అవగాహన కల్పించాలి. డ్వాక్రా గ్రూపుల ద్వారా పొందిన అప్పును సద్వినియోగం చేసుకుంటే పేదరికం అనేది కచ్చితంగా నిర్మూలించబడుతుంది. అధిక బాధ్యతతో ఏమీ చేయలేకపోతున్నాం ఆదర్శ వి.వో.ఏ..!తమకు కేటాయించిన బాధ్యత అధికం అవ్వడంతో ఏ పనులను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాం అంటూ ఆదర్శ వి.వో.ఏ బానూర్ గ్రామానికి చెందిన లతారెడ్డి అన్నారు.ఈమె 30 గ్రూపులను సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా ముందుకు సాగుతున్నారు.ఈమె సేవలను గుర్తించి ఆదర్శ వి.వో.ఏ గా ఎన్నుకున్నారు. గ్రూపుమహిళల్లో చైతన్యం పెంపొందించుకుంటూ సన్మార్గంలా నడిచేలా ఈమె ముందుకు సాగుతున్నారు.గ్రామ సంఘాల ద్వారా వడ్ల కొనుగోలులో త్వరితగతిన లక్ష్యం పూర్తి చేసి అధికారులతో ప్రశంసలందుకుంది. రైతులలో నూతన ఉత్సాహం కల్పిస్తూ ముందుకు సాగుతుంది.గత కొంతకాలం క్రితం పటాన్చెరు మండల పరిధి పాశమైలారం గ్రామంలోని వెంకటేశ్వర గ్రూపు వార్షికోత్సవ వేడుకల్లో ఆమెను ఘనంగా సత్కరించారు.





# కాంగ్రెస్ తోనే సంక్షేమ రాజ్యం

**- టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి.**



మహేశ్వరం, జూన్ 24 నిజం, న్యూస్ ప్రతినిధి: కాంగ్రెస్ తోనే సంక్షేమరాజ్యం కొనసాగుతుందని టిపిసిసి మెంబర్ మహేశ్వరం నియోజకవర్గ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్ తో కలిసి ఎం రేవంత్ రెడ్డి చిత్రపటం వద్ద మిఠాయిలు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో రైతు సంక్షేమ రాజ్యం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వత్తుల రఘుపతి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఆ ఆంధ్యా నాయక్, శివగంగా దేవాలయ చైర్మన్ అల్లె కుమార్, నాయకులు పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్, ఇంద్రకంటి నరసింహ గౌడ్, గదగుటి జంగయ్య, మాజీ జడ్పిటిసి జంగయ్య, ఏపూరి నరసింహ, మంత్రి బాలరాజ్, మాజీ ఎంపీటీసీ పాండు నాయక్, ఆవుల యాదయ్య, కృష్ణా నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజు నాయక్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మోడల్ స్కూల్లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా కార్యక్రమం





మహేశ్వరం, జూన్ 24 నిజం, న్యూస్ ప్రతినిధి: ఇన్స్పైర్ అండ్ ఇగ్నైయిట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కెఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సౌజన్యంతో మరియు ఆర్థిక సహకారంతో మోడల్ స్కూల్లో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సుమారు 400 మంది విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,శాస్త్రీయ పరమైన ఆలోచన,కమ్యూనికేషన్స్ స్కిల్స్,దేశభక్తి,పెద్దలను, తల్లితండ్రులను మరియు ఉపాధ్యాయులను గౌరవించడం లాంటి నైతిక విలువలను బోధించి అదేవిధంగా విద్యార్థుల్లో వున్న ఆత్మన్యూనత భావాన్ని పోగొట్టే విధంగా చక్కని సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం పిల్లలను ఉత్తేజపరుస్తూ వారికి అర్థం అయ్యేరీతిలో ఉపన్యాసాలు ఇచ్చిన మోటివేషన్ స్పీకర్స్ రంజిత్, సుధాకర్, అండ్ శ్రీరామ్ లను ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు సత్కరించి సన్మానించారు.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ఇంత చక్కటి కార్యక్రమాలను మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలనే ఆలోచనతో పాటు ఆర్థిక సహాయం చేస్తున్న కేఎల్ఆర్ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ వారి సేవలను కొనియాడారు. విద్యార్థులు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో పాటు శాస్త్రీయమైన ఆలోచన ధోరణి కలిగి వుంటేనే ప్రస్తుతం సమాజంలో ఉద్యోగాలు,హోదా మరియు మంచి గుర్తింపు వస్తుందని వీటిని పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ పోటీ సమాజంలో క్రమశిక్షణ,జ్ఞానం మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటేనే మనం అభివృద్ధి చెందగలం అని అన్నారు. విద్యార్థులందరూ తప్పకుండా తల్లిదండ్రులు మరియు గురువులు చెప్పినటువంటి విషయాలను నేర్చుకుంటూ ఉన్నత మైనటువంటి చదువులు చదివి తల్లిదండ్రులకు, గురువులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**- సిఐ వెంకటేశ్వర్లు.**

మహేశ్వరం, జూన్ 24 నిజం, న్యూస్ ప్రతినిధి:సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మహేశ్వరం గేటు వద్ద బీసీ వెల్ఫేర్ స్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి మత్తులో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. ఆన్లైన్ మోజులో పడి విద్యార్థులు తమ చదువులను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు. కష్టపడి చదివి పాఠశాల తో పాటు మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ చెడు వ్యసనాలపై విద్యార్థు లు ఇతరులకు అవగాహన కల్పించి డ్రగ్స్ నిర్మూలన పై ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు. కష్టపడి చదువుకున్న వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవీందర్ ప్రిన్సిపాల్, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు



మాడ్గుల జూన్ 24 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన కొప్పుల రాములు గౌడ్ (46) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు. మృతునికి భార్య అలివేలుతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజిగౌడ్,మాజీ అధ్యక్షుడు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాడ్గుల మండల గౌడ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి కొప్పుల రాములు గౌడ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబాన్ని ఓదార్చి తాలూకా గౌడ సంఘం తరపున 5000/ రూపాయలు, గ్రామ గౌడ సంఘం తరపున 5000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొప్పుల తిరుపతమ్మ వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ గాజమోని యాదయ్య గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షుడు గౌని నరసింహ గౌడ్,గౌడ సంఘం నాయకులు చుక్క నిరంజన్ గౌడ్, గౌని అరవింద్ గౌడ్, గుండె ఎల్లయ్య గౌడ్,గాజమోని దళపతి గౌడ్, మాదాసు వెంకటయ్య గౌడ్,కొప్పుల శ్రీనివాస్ గౌడ్,కొప్పుల శివరాజ్ గౌడ్, గాజమోని మల్లేష్ గౌడ్,గాజమోని చంద్రశేఖర్ గౌడ్,గుండె శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాల బిల్లుల కోసం పాడి రైతుల ఆందోళన



మాడ్గుల/ వెల్దండ జూన్ 24 (నిజం చెపుతాం): వెల్దండ మండలంలోని వివిధ గ్రామాల పాడి రైతులు గత రెండు నెలల నుండి విజయ డైరీ లో పాలు పోసే రైతులకు బిల్లులు రాకపోవడంతో తాండ్ర, పోతపల్లి,జూపల్లి పాడి రైతులు తాండ్ర గేటులోని జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలోని పాడి రైతులు మాట్లాడుతూ విజయ డైరీలో గత రెండు నెలల నుంచి పాల బిల్లులు రాక రైతులు గోస తీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పాడి రైతులకు రావాల్సిన పాల బిల్లును విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ విషయం తెలుసుకున్న సమీప పోలీసులు ఆందోళన వద్దకు చేరుకొని రైతులకు నచ్చజెప్పి రోడ్డుపై బైఠాయించిన పాల రైతులను అక్కడి నుండి పంపించినట్టు వివిధ గ్రామాల రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలోకుమ్మరి హనుమంతు,సంతోష్ రెడ్డి,మల్లేష్, కృష్ణ,జంగయ్య కల్వకుర్తి బిఎస్పి పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ ఎట్టి ఆంజనేయులు, తాండ్ర మాజీ ఉపసర్పంచ్,బిఆర్ఎస్ నాయకుడు మైబు,టిడిపి రాష్ట్ర నాయకుడు ఆనంద్,బొట్టే శ్రీను,ముద్రకోళ్ళ శివయ్య, కమ్మరి రంగయ్య వివిధ గ్రామాల పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూలును విడుదల చేయాలి






భద్రాచలం జూన్ 24 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూలును వెంటనే విడుదల చేయాలని,వండిట్,పి ఈ టి పోస్టుల అగ్రేడేషన్ చేపట్టాలని,జీవో 317 బాధిత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,సూపర్ న్యూమరరీ పోస్టులలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన మూడు దశల కార్యక్రమంలో భాగంగా ఈరోజు రెండవ దశ కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భద్రాచలంలోని బస్టాండ్ సెంటర్ నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నిరసన ర్యాలీ నిర్వహించి,తదుపరి ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించి ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ సమస్యలతో కూడిన మెమొరాండాన్ని సమర్పించారు.ఈ నిరసన ప్రదర్శనను ఉద్దేశించి టిపిటిఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.రాజు,జి.హరిలాల్ నాయక్,గుమ్మడి సమ్మయ్యలు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా పదోన్నతులు లేక అనేకమంది ఉపాధ్యాయులు ఉన్న కేడర్లోనే రిటైర్ కావలసి వస్తున్నదని అదేవిధంగా బదిలీలు లేక సుదూర ప్రాంతాలలోవిధులునిర్వహిస్తూ,శారీరకంగా మానసికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ కుటుంబాలకు పిల్లలకు దూరంగా ఉంటూ,గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని, ప్రభుత్వ,లోకల్ బాడీ పాఠశాలల్లో పండిట్,పీఈటి పోస్టులు అప్గ్రేడ్ అయి పదోన్నతులు కూడా ఇవ్వబడినవి.కానీ గిరిజన సంక్షేమ శాఖలో పండిట్,పీఈటీ పోస్టులు అప్గ్రేడేషన్ కాకపోవడం వల్ల పండిట్లు, పీఈటీలు నిరాశతో వారి విధులను నిర్వహించవలసి వస్తున్నదని,వెంటనే పండిట్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని,అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని,గత పది సంవత్సరాల క్రితం హాస్టల్ లను కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలుగా మార్చినప్పటికీ నేటికీ ఆ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులుమంజూరుచేయకపోవడంతో గిరిజన విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందడం లేదని,వెంటనే కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని,అప్గ్రేడ్ అయిన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,జీవో 317 లో వివిధ జిల్లాలకు స్థానికతను కోల్పోయి మరియు స్పౌజ్ లకు దూరంగా వేయబడిన బాధిత ఉపాధ్యాయులను వారి స్థానికత ఆధారంగా మరియు వారి స్పౌజ్ లకు దగ్గరగా బదిలీ చేయాలని, సూపర్ న్యూమరరీ పోస్టులలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు బదిలీ చేయాలని వారు డిమాండ్ చేశారు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు గిరిజన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం విడనాడాలని వారు కోరారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని,లేనియెడల జులై 6వ తేదీన గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం హైదరాబాదు ముందు భారీ ఎత్తున నిరసన ధర్నా చేయబోతున్నట్లుగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జోగ రాంబాబు,పి.గంగరాజు,టి.సత్తిబాబు,డి.ఉమాదేవి,ఎస్.కృష్ణబాబు,డి.రాంచంద్,జి.భాగ్య రావు,బి.బాలు,రాష్ట్ర కౌన్సిలర్లు బి.ప్రసాదరావు,కే.మాధవరెడ్డి, గెజిటెడ్ హెచ్ఎంల ప్రతినిధి కే.వెంకటేశ్వర్లు,సాంస్కృతిక కమిటీ కన్వీనర్ జి.మూన,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్లు కార్యకర్తలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ సకిని రామచంద్రయ్యకి ఘన నివాళి

**- నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్**
**- సంతాపం వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి**
**- మూగబోయిన ఆదివాసి డబ్బు కళా నైపుణ్యం**
**- ఆదివాసి కళా నైపుణ్యానికి తీరని లోటు**



జిల్లా ప్రతినిధి: జూన్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణవార్త తెలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. కంచుతాళం కంచుమేళం విద్యలో ఆరితేరిన ఆ కంఠం అగిపోయింది. శివసత్తులు, భక్తులకు అమ్మవార్లను ఆవహించేలా చేసిన ఆ గాత్రం అనంత వాయువులో కలిసిపోయింది. ఆదివాసీ సంస్కృతి, చరిత్రను అలవోకగా ఏకధాటిగా చెప్పగల ఆ కంఠం మూగవోయింది. పల్లె ఒడిసే పాటల బడిగా మార్చుకుని డోలునే సంగీతంగా చేసుకుని ఎంతోమందిని భక్తి పారవశ్యంలో పరవశింపజేసిన కోయదొరల ఇలవేల్పుల కథకుడు పద్మశ్రీ సకిని రామచంద్రయ్య శివైక్యం చెందారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత నకిని రామచంద్రయ్య మృతి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాలకు తీరనిలోటని, కంచు మేళం కంచుతాడం వాయిద్యం వాయిస్తూ అనేక అవార్డులు ఆయన సొంతం చేసుకున్నారు. 2022లో అప్పటి రాష్ట్రపతి అమర్నాథ్ గోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు కూడా అందుకున్నారు. కంచు మేళం కంచు తాళం వాయిద్యంలో దక్షిణ భారతదేశం నుంచి ఆయన అత్యున్నత అవార్డు అందుకున్న వ్యక్తిగా సకిని రామచంద్రయ్య కావడం గమనార్హం మేడారం జాతరలో ఆయన ప్రధాన ఘట్టమైన చిలకల గట్టు నుంచి సమ్మక్క సారక్కలను గద్దల పైకి రప్పించే సమయంలో కంచు మేళం అంచు తాళం వాయిద్యాలతో కీలకంగా వ్యవహరించే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని, ఆదివాసి ముద్దుబిడ్డగా కంచు మేళం కంచు తాళం వాయిస్తూ ఆదివాసి కట్టు బొట్టు కథలను వినిపిస్తూ రాష్ట్రంలో ఎందరినో ఆశ్చర్యపరిచారు. తెలంగాణ రాష్ట్రం గత ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం రామచంద్రయ్య ను అభినందించారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ సఖిని రామచంద్రయ్యకు కోటి రూపాయలు నజరానా, జిల్లా కేంద్రంలో 426 గజాల ఇంటి స్థలం కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినందుకు ఎంతో సంతోషపడ్డారు కానీ ఆ సంతోషం మూడు నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వ హామీలను అమలు చేయని ప్రభుత్వానికి ఎన్నోసార్లు వినతి పత్రం సమర్పించుకున్న గత ప్రభుత్వం సకీని రామచంద్రయ్య కుటుంబానికి తీవ్ర అన్యాయం చేసిందని, ఇంటి స్థలం నేటికీ రామచంద్రయ్యకు అందకపోవటం కుటుంబ సభ్యుల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆయన కళా నైపుణ్యాన్ని గుర్తించి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారురామచంద్రయ్య మృతి పట్ల ఎమ్మెల్యే పాయం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. ఆదివాసి తెగల కట్టుబొట్టు కథలను వరస బంధుత్వాలను ఆదివాసీలకు తెలియజేయడంలో సఖిని రామచంద్రయ్య సాటిలేనివారని పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు అన్నారు. సకిని రామచంద్రయ్య మృతి చెందారని వెంటనే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కంచు మేళం కంచి తాళం వాయించే కళాకారుల్లో సఖిని రామచంద్రయ్య వ్యక్తిగా ఆయన అభిప్రాయపడ్డారు. ఆదివాసి తెగకు ఆయన గుర్తింపు తెచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య మృతి ఆదివాసీ సమాజానికి తీరని లోటు.... డాక్టర్ చందా సంతోష్ ఆదివాసీ ముద్దుబిడ్డ, పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య నివాసం వద్ద వారి భౌతిక కాయానికి పూలమాలవేసిరామచంద్రయ్య కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

## దళిత మహిళ ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లలో అన్యాయం

**- ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకుడు చాగంటి ప్రభాకర్.**
**- గ్రీవెన్స్ సెల్లో కలెక్టర్కు విజ్ఞాపన పత్ర%శీ.**



%మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సోమవారం గ్రీవెన్స్ సెల్ లో టీచర్స్ ప్రమోషన్స్ విషయంలో దళితమహిళఉపాధ్యాయులకు కేటాయించిన రోస్టర్ పాంట్స్ యందు అర్హత కలిగిన దళిత మహిళ ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్ట్స్ యందు అందుబాటులో ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, దళిత మహిళ ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ దక్కనియకుండా అన్యాయం చేసినారని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు చాగంటి ప్రభాకర్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కే, ఉప్పలయ్య ,సంజీవ జిల్లా కలెక్టర్కు ఇచ్చిన విజ్ఞాపన పత్రంలో కోరారు, వాటిని సరిదిద్దాలని కోరుతూ, గ్రీవెన్స్ సెల్లు లో వినతి పత్రం అందజేయడం జరిగింది.టీచర్ ప్రమోషన్స్ యందు ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్, సోషల్, ఇంగ్లీష్, ఫిజికల్ డైరెక్టర్ తదితర పోస్టుల యందు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం మహిళలకు దక్కవలసిన ప్రమోషన్స్ యందు, పురుష అభ్యర్థులను నింపి, తద్వారా ఓపెన్ కాంపిటీషన్ యందు, ఇతరులకు పోస్టులు దక్కే విధంగా, చేసినార ని ఆవేదన వ్యక్తం చేసినారు.వాటిని సరిదిద్ది చట్టం ప్రకారం, న్యాయం గా రావలసిన ప్రమోషన్స్ దళిత మహిళ ఉపాధ్యాయులకు కేటాయించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రమోషన్స్ నష్టపోయిన ఉపాధ్యాయినీలు కృష్ణకుమారి, నిర్మల, మాధవి వీరికి మద్దతుగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు చాగంటి ప్రభాకర్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కే ఉప్పలయ్య, జి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన ఎన్‌హెచ్ఆర్‌సి కమిటీ



మంగపేట,జూన్,24 (నిజం న్యూస్) మంగపేట పోలీస్ స్టేషన్ లో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన సబ్ ఇన్స్పెక్టర్ టివిఆర్ సూరిని సోమ వారం మంగపేట పోలీస్ స్టేషన్ లో జాతీయ మానవ హక్కుల కమిటీ మండల కమిటీ అధ్యక్షులు తాళ్లూరి మధుకర్ ఆధ్వర్యంలో 25 గ్రామ పంచాయితీ కన్వినర్ కో కోన్వినర్ లు కలిసి ఎస్ ఐ టివిఆర్ సూరిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాను కప్పి శు భాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ కుంట ఏడుకొండలు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి గోడిశాల వరప్రసాద్ తునికి వెంకటేశ్వర్లు గూడా రమాకాంత్ అముదాలపల్లి రామకృష్ణ సామ నరేందర్ రెడ్డి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి

**- ఎమ్మెల్యే మురళి నాయక్ కు సిఐటియు వినతి.**
**- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24,( నిజం న్యూస్)మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ,రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరినారు, మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాల ప్రభుత్వ నిర్ణయాన్నిఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే కి తెలిపినారు,అలాగే ప్రభుత్వం నిర్ణయించబోయే పి.ఆర్.సిలో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60, 63లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్ కి ఆదేశించాలని తెలిపారు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎమ్మెల్యే కి దృష్టికి తీసుకుపోయినందున ఎమ్మెల్యే స్పందిస్తూ, మీ యొక్క సమస్యలన్నీ సంపూర్ణంగా విని మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సువర్ణపుసోమయ్య,సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న, పట్టణ నాయకులు తోట శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ కార్మికులు కాగితపు శ్రీనివాస్, ముత్యం మహేష్, ముత్యం మహేష్, గుర్రాల పుష్పరాజ్, పుచ్చకాయల జగన్, దూపటి శ్రీను, డి వెంగళరావు, పార్నంది కృష్ణ, జోగు శ్రీను, ఆవుల వెంకన్నతదితరులుపాల్గొన్నారు

### మున్సిపల్ కార్మికుల సమస్యలపై 26న కలెక్టరేట్లో ధర్నా...

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారిని తక్షణం పర్మనెంట్ చేయాలని, అంతవరకు వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు, ఈ ధర్నాకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ నుండి కార్మికులకు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవేందర్,కాంపెల్లి శ్రీనివాస్ లు కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- సిఎం కార్యాలయం నుంచి వచ్చినప్రజావాణిదరఖాస్తులవెంటనేపరిష్కరించాలి:**
**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24,( నిజం న్యూస్)గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గార్లు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జిల్లా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో (173 ) దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. వచ్చిన దరఖాస్తులలో పెన్షన్,ధరణి,తదితర సంబంధిత సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయి.వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అర్హత మేరకు సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో సీఈఓ నర్మద,డి డబ్ల్యు ఓ వర లక్ష్మి, సంబంధిత జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి విద్యార్థి న్యాయం చేయాలి

**- డిప్యూటీ తాహాసిల్దార్ కు మెమోరాండం అందజేత.**
**- ఎమ్మెల్యే గారు తక్షణమే స్పందించాలి.**



తొర్రూర్ జూన్ 24(నిజం న్యూస్)నిజం కాలం నాటి ఎంతో చరిత్ర కలిగినటువంటి తొర్రూరు పెద్ద చెరువు రోజు రోజుకు కబ్జాకు గురవుతుందని తక్షణమే డిజిటల్ సర్వే చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండల కేంద్రంలో ఉన్నటువంటి తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య కి ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు అరుణ్ కుమార్ లో కలిసే మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొంతమంది కబ్జాదారులు అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా ప్లాట్లు చేసుకొని వాటిని అమ్ముకొని ఇండ్లు నిర్మించుకున్నారు అని చెరువులో ఇండ్లు కట్టుకున్న ఇండ్లకు కూడా ఇంటి నెంబర్లు ఇవ్వడం అనేది అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. వేరే సర్వే నెంబర్లను చెరువు శిఖం భూమికి అటాచ్ చేస్తూ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని అన్నారు. అధికార యంత్రంగం మరియు ఎమ్మెల్యే తక్షణమే దీనిపై స్పందించి చెరువు భూములను కాపాడాలని ద్వారా డిజిటల్ సర్వే చేసి అన్యాక్రాంతానికి గురైన భూములను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- ఎస్ఐ లక్ష్మీ భార్గవి**




మధిర, జూన్,24, నిజం చెపుతా%శీ%) యువత మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయి రహిత గా చేయాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటుందని, దాని వల్ల తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని అన్నారు. గంజాయి రహిత మధిర కోసం కృషి చేస్తామన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య మృతదేహానికి నివాళులు

**- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య**



జిల్లా ప్రతినిధి: జూన్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మణుగూరు మండలం కూనవరం వాస్తవ్యులు ప్రముఖ డోలు వాయుధ్యాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య మరణించారు కాగా విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య రామచంద్రయ్య గారి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వర్లు, నాయకులు పుచ్చకాయల శంకర్, ముత్తినేని వాసు,వేములపల్లి కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి బాధితులకు ఆర్థిక సహాయం.. అందజేత



చర్ల జూన్ 24 (నిజం న్యూస్) మండలంలోని గొమ్ముగూడెం పంచాయతీ గాంధీనగరం గ్రామా నికి చెందిన భార్యాభర్తలు కోడిరెక్కల బాబూరావు (55) భార్య కోడిరెక్కల పద్మావతి (50). వీరిద్దరికీ ఒకేసారి క్యాన్సర్ వ్యాధి సోకింది కూలి ఏ జీవనాధారంగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ, తన నలుగురు ఆడపిల్లలకు పెళ్ళిల్లు చేయడానికే జీవితంను వెచ్చించిన పరిస్థితుల్లో ఈ క్యాన్సర్ మహమ్మారి ముంచుకొచ్చింది తర్వాత ఒకరికి క్యాన్సర్ అని వైద్యులు నిర్ధారణ చేయడంతో మనసు వికలమై, సరైన ఇళ్లు లేక, తినడానికి తిండి కష్టమై, మందులు కొనుక్కోలేక,ఆర్థిక ఇబ్బందులతో నానా కష్టాలు పడుతున్నారు... ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని నిజం దినపత్రికలో వచ్చిన కథనాలకు స్పందించి మీకోసం మేమున్నాం కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్ ఆధ్వర్యంలో సభ్యులు దాతలు ముందుకు వచ్చి ఆ నిరుపేద కుటుంబానికి బాబురావు భార్య పద్మావతికి రూ 15,000 సంస్థ కార్యదర్శి ముమ్మనేని అరవింద్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు ఈ సందర్భంగా మీకోసం మేమున్నాం కంటి చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకొనేందుకు ఎల్లప్పుడూ మీకోసం మేమున్నాం టీం తోడుంటుందని, దాతలు మరింత విరివిగా ముందుకువచ్చి పేదలకు అండగా ఉండాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, పొనగంటి కృష్ణ, గూబ సురేష్, దొడ్డి సూరిబాబు, మండలోజు చారి, బూహ్యవరపు ప్రతాప్,తోటపల్లి మాధవరావు, కొమరవరపు రవి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి విద్యార్థి న్యాయం చేయాలి

**- గురుకులం పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి**
**- యుఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వీరబాబు**




డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 24 నిజం న్యూస్ యుఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ హైదరాబాదులో మాసబ్ ట్యాంక్ సోషల్ వెల్ఫేర్ కార్యాలయంలో సెక్రెటరీ గారిని కలవడం కోసం వెళ్లడం జరిగింది వీరబాబు మాట్లాడుతూ సెక్రటరీ గారితో గురుకుల పాఠశాల చదువుతున్న ప్రతి విద్యార్థికి సొంత జిల్లాకు ట్రాన్స్ఫర్ పెట్టుకున్న విద్యార్థికి వేగవంతంగా సొంత ప్రాంతానికి ట్రాన్స్ఫర్ చేయాలని ట్రాన్స్ఫర్ చేయకపోవడం వల్ల విద్యార్థులు మారుమూల గ్రామాల నుంచి మారుమూల ఒడాల నుంచి ఇతర జిల్లాలకు వెళ్లడానికి ఇబ్బందులు గురవుతున్నారని వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు గురుకులం పాఠశాలలో ప్రతి తరగతికి 20%అడ్మిషన్లు అధికంగా ఇవ్వాలని వారు అన్నారు గురుకుల పాఠశాలకు హాస్టల్కు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల సమస్యలను తక్షణమే మధ్య శాఖ అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి విద్యార్థులకు వర్షాకాలం తన ఆరోగ్యం బారిన పడకుండా చర్యలు చేపట్టాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు బచ్చలి కైలాస్ నాగ సుధాకర్ శ్రీధర్ ప్రణయ్ భవన్ వినయ్ శ్రీకాంత్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి

**- సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, కొమ్ము దేవేందర్**
**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కీ మున్సిపల్ కార్మికుల వినతి.**



తొర్రూర్ జూన్ 24(నిజం న్యూస్) మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్ల%శీ% అశోక్, కొమ్ము దేవేందర్ లు కోరారు, తొర్రూర్ మున్సిపాలిటీలో సిఐటియు అనుబంధ సంఘం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పాలకుర్తిఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్. సిఐటి జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు మాట్లాడుతూ,రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరారు. మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లను యధావిధిగా బిల్ కలెక్టర్ గా వసూళ్లలో నియమించాలని ఎమ్మెల్యే ను కోరారు.అలాగే ప్రభుత్వం నిర్ణయించబోయే పి.ఆర్.సి లో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60 %ద% 63 లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్ ను ఆదేశించాలని వారు తెలిపినారు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయినందున ఎమ్మెల్యే స్పందిస్తూ, మా సమస్యలన్నీ సంపూర్ణంగా విని మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్. మున్సిపల్ వర్కర్స్నాయకులు అర్వపల్లి వెంకన్న, రాజశేఖర్, శ్రీరామ్, నరసయ్య, సోమక్క, చంద్రమ్మ, యాకమ్మ, రమ,ఎలేంద్ర, స్వరూప, రాధా, చినబాబు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు. లమున్సిపల్ కార్మికుల సమస్యలపై 26న కలెక్టరేట్ ధర్నా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారిని తక్షణం పర్మినెంట్ చేయాలని, అంతవరకు వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు, ఈ ధర్నాకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ నుండి కార్మికులకు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవేందర్,కాంపెల్లి శ్రీనివాస్ లు కోరారు.

## సిఆర్టి కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**- సిఆర్టి రాష్ట్ర అధ్యక్షులు మాలోతు సోమేశ్వర్,**
**- మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దారావత్ బాలాజీ.**



మహబూబాబాద్ బ్యూరో జూన్ 24 (నిజం న్యూస్)ములుగు జిల్లాలోని రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుడు సిఆర్టి చుంచ దేవేందర్ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో లారి యాక్సిడెంట్లో అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఇతనికి తల్లిదండ్రులు లేకపోవడం, ఇద్దరు చిన్నపిల్లలు ఉండడంతో ఆ కుటుంబం రోడ్డు పాలయ్యింది. కనుక రాష్ట్ర అద్యక్షులు మాలోతు సోమేశ్వర్, రాష్ట్ర కో ఆర్డినేటర్ %ద% మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దారావత్ బాలాజీ, రాష్ట్ర %ద% జిల్లా కమిటీ పిలుపు మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయ మిత్రులు తరపున వారి కుటుంబానికి సహాయార్థం 82500 ఎనభై రెండు వేల ఐదు వందల రూపాయలు) వ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అద్యక్షులు సోమేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ... ఇప్పటికే రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ గారికి మరియు డైరెక్టర్ గార్లకు ఇట్టి విషయాన్ని విన్నవించి ఉన్నాని చెబుతూ, వారి భార్యకి ఉద్యోగాన్ని ఇవ్వాలని,10 లక్షల ఎక్సగ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర కో - ఆర్డినేటర్ %ద% మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దారావత్ బాలాజీ మాట్లాడుతూ.. సి ఆర్ టి లకు ఉద్యోగ భద్రత లేక మానసికంగా కృంగి పోయి చాలా మంది మరణించారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న సి ఆర్ టి లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొడెం రవీందర్, రాష్ట్ర కోశాధికారి బి.శ్రీను, వట్టం శంకర్, వట్టం సుధాకర్, లాక్య, విజయ భాస్కర్ పూర్ణయ్య, తిరుపతి, వేణు, సంపత్, డాక్టర్ రమేష్, హైమ, వెంకట, రాజు,కోరం శ్రీరాములు, లక్ష్మీ, ఖీమా, భారత్, విజయ్, రాము, విజయ్, రమేష్, కొండా రామయ్య, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ సత్య శారద ను కలిసిన వరంగల్ రీజినల్ కోఆర్డినేటర్ విద్యారాణి



వరంగల్ ప్రతినిధి జూన్ 23 (నిజం న్యూస్ ) వరంగల్ జిల్లా కలెక్టర్గా నూతన బాధ్యతలు తీసుకున్న శ్రీమతి సత్య శారద ఐఏఎస్ ను కలెక్టర్ శంబార్లో మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చి సన్మానం చేయడం జరిగింది. మరియు హాస్టల్ పలు సమస్యలను వివరించి హాస్టల్ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వవలసిందిగా తెలియజేయడం జరిగింది. బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆర్. సమ్మయ్య మరియు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## మానుకోటలోకదంతొక్కిన అంగన్వాడీలు

**- సమస్యలుపరిష్కారించాలంటు కలెక్టర్ కార్యాలయం ముందు దర్న.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24, (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఏఐటియుసి అనుబంధ సంఘం అంగన్ వాడి టీచర్స్ , హెల్పర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం సోమవారం విజయవంతం అయింది. కోర్టు ముందు నుండి కలెక్టర్ కార్యాలయం ముందు వరకు ర్యాలి నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు దర్న నిర్వహించి కార్యాలయం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు లలిత ,ఎల్లమ్మ , వరలక్ష్మీ, ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ మాట్లాడుతూ, ఐసిడిఎస్ లో 1975 నుంచి గౌరవవేతనం పేరుతో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ చేస్తున్నారని చాలి చాలని తక్కువ వేతనం పొందుతూ కుటుంబ పోషణ భారంగా జీవితాలని వెళ్లదీస్తున్నా అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26,000/- హెల్పర్లకు రూ.21,000/- ఇవ్వాలని గత అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్నా గత ప్రభుత్వ హయాంలో 24 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా చేసిన సమ్మెలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు రూ. 18,000/-, హెల్పర్లకు 15,000/- ఇస్తామని హామీ ఇచ్చారని కాని నేరవెర్చలేదని అన్నారు నేటి ప్రభుత్వం కూడా అధికారంలోకి రాగానే వేతనం పెంచుతామని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన అంగన్వాడీలను పట్టించుకోవడం లేదన్నారు, రిటైర్మెంట్ అవుతున్న టీచర్లకు 2,00,000/-, హెల్పర్లకు రూ. 1,00,000/- ఇస్తామని గత ప్రభుత్వం సమ్మె కాలంలో తెలియపరిచిన ప్రస్తుత ప్రభుత్వం టీచర్లకు రూ.1,00,000/-, హెల్పర్లకి 50,000/- అని జిఓ ఇవ్వడం విడ్డూరమన్నారు, దీనివలన 40 ఏళ్లపాటు డిపార్ట్మెంట్ ను నమ్ముకొని పనిచేసిన అంగన్వాడీలకు తీవ్ర నష్టం జరుగుతుంది కాబట్టి జిఓ ని రద్దు పరచి సమ్మెకాలములో ఇచ్చిన హామీని అమలు




పర్చాలని డిమాండ్ చేశారు.సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని, 26,000/-ల వేతనం ఇవ్వాలని అంగన్వాడీలకు టిఏ-డిఏలు అందించాలని,అంగన్వాడీ టీచర్లకు టాబ్స్ అందించిఅదనపు ఆప్స్ ను రద్దుపరచాలన్నారు.బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేసి పెండింగ్ లో ఉన్నా ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్స్ తదితర బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు.ఎంపిపిఎస్ పాఠశాలలో%శ్రీ%క్లబ్అయినటువంటి అంగన్వాడి సెంటర్లను ప్రభుత్వ నిర్ణయాలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఇష్టరీతిన బయటకు పంపించే చర్యలను మానుకోవాలన్నారు అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, టాయిలెట్స్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించి,ఖాళీగా ఉన్నటువంటి టీచర్, ఆయా పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దశలవారుగా ఉద్యమాలకు పూనుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శ్రావణ్, పద్మ, శారద,బీరమ్మ జయమ్మ స్వప్న ,గీతా రాణి రాజమ్మ రమాదేవి, వరిపల్లి వెంకన్న,వెలుగు శ్రావణ్, మంద శంకర్, పెరుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

**- ఎంఈఓ సురేందర్.**

ఏటూరు నాగారం జూన్ 24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:చదువుకునే విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలతో ముడిపడి ఉందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల చేరి చదువుకోవాలని ఎంఈఓ సురేందర్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. అర్హతకలిగినఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశమైన మాట్లాడారు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లుజరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఉచిత విద్యను సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో



హెడ్మాస్టర్ సాంబశివరావు ఉపాధ్యాయులు శ్రావణ్ సుమన్, సిఆర్పిలు శ్రీ శ్రీధర్ నాయక్ సత్యారావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్కీముల పేరిట భారీ స్కాములు

**- ఎడిఎమ్ఎస్.**

ఏటూరునాగారం జూన్24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం లో జోరుగా మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందాలు బంపర్ బహుమతులంటూ బురిడీ ఉచితంగా స్కూటీలు ఇస్తాం అంటూ టోకరా,షోరూమ్ పెడితే 50 వేల కమిషన్ ఇస్తాం అంటూ మోసం చాప కింద నీరులా కోట్ల రూపాయలు దండుకుంటున్న ఘరానా మోసగాళ్లు. లక్ష రూపాయల వాహనం ఉచితంగా ఇస్తున్నామంటూ ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్న ముఠాలు ఏకంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పేరుని వాడుకొని ప్రజలను బురిడీ కొట్టిస్తున్న సంస్థలు.మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు ఏటూరునాగారం లో యదేచ్ఛగా భారీ స్కీములు పట్టించుకోని అధికారులు ఏటూరునాగారం ఈజీగా డబ్బులు సంపాదించాలని అమాయక ప్రజలను మోసం చేస్తున్న సంఘటనలు రోజు రోజు కు పెరిగి పోతున్నాయి. సాంకేతిక విజ్ఞానంలో రాకెట్ లో దూసుకుపోతున్న ఈ రోజుల్లో తొందరగా డబ్బు సంపాదించవచ్చుని ప్రజలను టార్గెట్ గా చేసుకునిరెచ్చిపోతున్నారు.మాయమాటలు చెప్పి గిఫ్ట్ విహారయాత్రలు డబ్బు కట్టి కొత్త వాహనాలను ఇస్తానంటూ ప్రజలకు అంటగడుతు మంచి వాహనాలంటూ 15000 కట్టు ఉచిత స్కూటీ పేరుతో మోసాలు,స్కీముల పేరుతో మోసం చేస్తున్న బైక్ షోరూం యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకొవాలని అమాయక ప్రజల ను వీరి మాయలో పడకుండా అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

## మిస్సైన సెల్ఫోన్ ను రికవరీ చేసిన పోలీసులు

మంగపేట,జూన్,24 (నిజం న్యూస్) మార్చి నెలలో తిమ్మపేట గ్రామానికి చెందిన చిలకమర్తి కళావతి మంగపేట నుండి తిమ్మంపేట వెళ్తుంటే ఎక్కడో ఫోన్ పోయిందని స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చారు.ఫిర్యాదు తీసుకున్న పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా తన ఫోన్ ట్రేస్ చేసి సోమవారం రోజు ఇవ్వడం జరిగింది . కావున మంగపేట మండల పరిధిలో ఎవరిదైనా ఫోన్ పోయినా వెంటనే పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు ఇస్తే ట్రేస్ చేస్తాం అని మంగపేట ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు.




## నూతన ఎస్ ఐ ని సన్మానించిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్

మంగపేట జూన్ 24, (నిజం న్యూస్) మంగపేట పోలీస్ స్టేషన్ లో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన సబ్ ఇన్స్పెక్టర్ సూరి ని సోమ వారం మంగపేట పోలీస్ స్టేషన్ లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరియు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎస్ ఐ సూరిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ మంగపేట సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సూరి కి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల విషయంలో తమ కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కటుకూరి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో జ్వరాలను నియంత్రించండి

**- వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య.**



ఏటూరునాగారం(ములుగు)జూన్24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గారి ఆదేశానుసారము, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము సమావేశ మందిరంలో,జిల్లాలోని వైద్యాధికారులకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి, పారామెడికల్ సిబ్బందికి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పలు అంశాలపై సమీక్ష జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య నిర్వహించారు. ఇందులోభాగంగా,ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో, ఉపకేంద్రములలో మౌలిక సదుపాయాల లభ్యత గురించి, మానవ వనరుల గురించి, ఆరోగ్య సేవలు విస్తృతంగా అందించేందుకు కావలసిన సదుపాయాల గురించి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకువైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది చే తగిన సలహాలు ,సూచనలు ఇవ్వాలని కోరారు.రాబోవు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్కరు కూడా జిల్లాలో వైద్య సేవలు అందకుండా మృతి చెందారని వార్తలు రాకుండా ప్రజలకు వైద్యాధికారులు,వైద్య సిబ్బంది నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని,హెడ్ క్వార్టర్స్ విడిచిపెట్టి వెళ్ళకూడదని తెలిపారు.వరద ముంపు ప్రాంతాలలో క్లిష్టతరమైన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను దగ్గరలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ కు తరలించాలని కోరారు.ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ, వైద్యాధికారులు తమ, తమ గ్రామాల ను తరచుగాఇండ్లనుసందర్శించలని,జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు ,మలేరియా రోగ నిర్ధారణ పరీక్షలు జరపాలని, మలేరియా అని నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స ప్రారంభించాలని, చికిత్స అనంతరము కూడా వారిని వారి కుటుంబ సభ్యులను సందర్శించాలని, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవాలని,అప్పుడే జ్వరాలను మనం నియంత్రించిన వాళ్ళం అవుతామని తెలిపారు. వైద్యాధికారులు ప్రజల యొక్క ఆరోగ్యపరమైన ఇబ్బందులను తెలుసుకొని ,వాటిని నిర్ధారణ పరీక్షలు జరిపించి చికిత్సలు అందజేయాలని, గ్రామాలలోని నాయకులతో సహకారం తీసుకోవాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 30న టిఎంజెయు వార్షికోత్సవాలు జయప్రదం చేయండి

**- తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ మండల బాధ్యులు గండమాల రోషయ్య.**


కురవి, నిజం చెపుతాం, జూన్, 24:మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 30న తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్,గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి వార్షికోత్సవాలకు జిల్లా మాల జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ మండల బాద్యులు గండమాల రోషయ్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ వార్షికోత్సవ ఉత్సవాలకు జిల్లా మాల జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు.ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుండి మాల జర్నలిస్ట్ లు ముఖ్యఅతిధిగా పాల్గొంటారని తెలిపారు.



## రిటైర్డ్ ఆర్మీ జవానుకు ప్రభుత్వ భూమి ఎంత ఇవ్వాలి?

**- రాదారపు (మంకు) శ్రీనివాస్ రెడ్డికి ఇచ్చిన భూమి ఎంత?కాస్తులో ఉన్నవారికి తెలియకుండా పట్టాలు చేసిన అధికారి ఎవరు? దాదాపు 36 సర్వే నెంబర్లలో 21 ఎకరాల 25 గుంటల ప్రభుత్వ భూమి పట్టా చేయించుకున్న వైనం!.. దీని వెనుక పాత్రధారులు ఎవరు? సూత్రధారులు ఎవరు? తేటతెల్లం చేయాలని జిల్లా అధికారులను కోరుతున్న చెన్నారావుపేట ప్రజలు.**

చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 24(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన రాధారపు (మంకు) శ్రీనివాస్ రెడ్డి గతంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ గా పనిచేశానని ప్రభుత్వం తనకు భూమి ఇచ్చిందని కొన్ని సర్వేలు చూపిస్తూ ఈ భూమి ప్రభుత్వం నాకు ఇచ్చిందంటూ కాస్తులో ఉన్న రైతులతో వాదన చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయడం జరుగుతుందని, కానీ ఆయన గతంలో ఆర్మీలో పని చేయకుండానే తప్పుడు పత్రాలు సృష్టించుకుని ప్రభుత్వము నుండి భూమిని పొందాడని గ్రామంలో జోరుగా ప్రచారం సాగుతుంది? అయినా ప్రభుత్వం ఒకవేళ తనకు భూమి ఇచ్చిన ఎంత భూమి ఇవ్వాలి! అతను పట్టా చేయించుకున్నది ఎంత? ఆ పట్టాలు చేసిన అధికారి లు ఎవరు? ఒకవేళ పట్టా చేసిన అధికారి తనకు భూమి అలాట్మెంట్ చేసినప్పుడు ఆ అధికారి ఆ భూమిని ఎక్కడుందో చూపించలేదా?మరి ఆ భూమిలో దాదాపు 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతుల పరిస్థితి ఏమిటి? కొందరు నివాస గృహాలు కట్టుకొని జీవిస్తున్నారు మరి వారి పరిస్థితి ఏంటి? దాదాపు 36 సర్వే నెంబర్లలో 21 ఎకరాల 25 గుంటల భూమి పట్టా చేయించుకున్నాడు. ఇంతటి తతంగం వెనుక ఉన్న ఆ సూత్రధారి ఎవరు? పాత్రధారి ఎవరు? ఇంత పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డ ఆ అధికారులను గుర్తించి ఈ సంఘటనలో పాత్రధారుకి ఎంత? సూత్రధారి కి ఎంత? వాటానో తెటతెల్లం చేయాలని జిల్లా ఉన్నతాధికారులను చెన్నారావుపేట మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.



## ఇంటర్ అడ్వాన్స్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




హుజూర్ నరగ్,జూన్24,(నిజం చెపుతాం): 2024 ఇంటర్ అడ్వాన్స్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ వి.డి.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో రేఖ ఇందు 466, తోట సంజన 446, హెచ్ఈసీ విభాగంలో జీ.సృజన 439, ఓఏ విభాగంలో వెంకటేష్ 458 మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ సంవత్సరం విద్యార్థులను సోమవారం కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## విద్యా, వైద్యం ,పారిశుధ్యం శాఖలపై ఎక్కువ శ్రద్ధ చూపాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24,( నిజం న్యూస్)జిల్లా కలెక్టర్ ఛాంబర్లో సోమవారం రోజున వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా అభివృద్ధికి సంక్షేమ పథకాల పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎన్నికల నిర్వహణలో జిల్లా అధికారులునిరంతరం,అహర్నిశలు కృషి చేసి ఎన్నికలు విజయవంత%శీ% గా నిర్వహించుకున్నామని అందుకు ప్రతి ఒక్కరిని అభినందించారు. అదే విధంగా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అధికారులు వారి విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ సమయ స్పూర్తి తో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలతో మమేకమైన శాఖలు ముఖ్యంగావిద్య,వైద్యం,పారిశుధ్యం,తదితర శాఖల పైన ఎక్కువ శ్రద్ధ అవసరం అన్నారు. ప్రజలకు జవాబుదారీ గా వ్యవహరించాలన్నార. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను



అర్హులకు అందేలా చూడాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలోని బి.సి., ఎస్సి. ఎస్టీ.,మైనారిటీ,ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ హాస్టళ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.ప్రభుత్వ పాఠశాలు,హాస్టళ్లలో విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు విధిగా నిర్వహించాలన్నారు.స్కూల్ పిల్లల ఆరోగ్య సంరక్షణలో భాగంగా వైద్య పరీక్షలు నిర్దేశిత సమయం మరియు రిజిస్టర్ నమోదులతో నిర్వహించాలని సంబంధిత జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అంగన్ వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టిక ఆహారం లోపం లేకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై పిల్లల తల్లిదండ్రులకి అవగాహన కల్పించేలా అంగన్వాడీ కార్యకర్తలు దిశ నిర్దేశం చేయాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే పల్లెలు పరిశుభ్రంగా ఉండాలని, అందుకు జిల్లా పంచాయితీ అధికారి హరి ప్రసాద్ పంచాయితీ సెక్రటరీలను అందుకు పురమాయించేలా తగు ఆదేశాలు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు.ఎంపీడీవోలు తరచూ వారి విధి నిర్వహణలో భాగంగా ప్రజల సంక్షేమమే పరమావధి గా భావించి వారికి దిశా నిర్దేశం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓ నర్మద కు తగు సూచనలుచేశారు.వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు పంట ఎరువులు,విత్తనాల సరఫరా పై ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలని,క్షేత్ర స్థాయిలో రైతులతో సమీక్షలు నిర్వహించి రైతుకు పంటల పైన అవగాహన కలిగించాలని అన్నారు.విధినిర్వహణ లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులనుద్దేశించి అన్నారు. ఏదైనా పొరపాట్లు ,అధికారి అజాగ్రత్త ఉన్నట్లు అయితే కఠిన చర్యలు తప్పవని జిల్లా అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలచదువుఉండాలని,పిల్లల భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని పాఠశాలల విద్యా బోధన ఉండేలా దిశ నిర్దేశం చేయాలని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మూడున్నర కిలోల గంజాయి స్వాధీనం



రామగుండం జూన్ 24, (నిజం చెపుతాం) రిపోర్టర్ మూడున్నర కిలోల గంజాయి, ఒక బైకు మరియు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల, నాగేపల్లి గ్రామంలో మల్యాల మణి ప్రసాద్ ఇంటికి సమీపంలో.. రోడ్డు వద్ద తన స్నేహితులు ఆయన ముగ్ధంపురం గ్రామం, మండలం, జిల్లా కరీంనగర్ కు చెందిన, బుర్ర వంశీకృష్ణ, పప్పు అనిల్, మరియు సిరిసిల్ల శివ సాయి, అను ముగ్గురు వ్యక్తులు 3.5 కిలోల గంజాయి విలువ దాదాపు 87, 500 రూపాయలు. గల గంజాయిని ,మోటార్ సైకిల్ పై మల్యాల మమణి ప్రసాద్ ఇంటి దగ్గర అమ్ముచుండగా.. తేదీ 23 -6 -2024 రోజున పట్టుబడినారు. వెంటనే వీరి దగ్గర ఉన్న గంజాయిని, మోటార్ సైకిల్ (హీరో హోండా గ్లామర్) నీ, మరియు వారి యొక్క మొబైల్ ఫోన్ లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. తరువాత వీరిద్దరిని మంతిని సిఐ ఎస్ వెంకటేశ్వర్లు అరెస్టు చేసి, ఈరోజు అనగా 24- 6 -2024 రోజున రిమాండ్ కొరకు కోర్టుకు పంపడం జరిగినది. నేరం చేయు విధానంగంజాయి కి తాగడానికి బానిసై, గంజాయి కొనడానికి మరియు జల్సాలకి డబ్బులు సరిపోకపోవడంతో.. ఎలాగైనా తొందరగా, సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. గంజాయి అమ్మడం వల్ల ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు, అని అట్టి డబ్బుతో వారి జల్సాలు తీర్చుకోవచ్చుని, భద్రాచలం ఏరియాలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ,చుట్టుపక్కల గ్రామాలలో రహస్యంగా గంజాయి తాగుడుకు అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ డబ్బులకు అమ్మడం చేస్తున్నారు .గంజాయి అలవాటు లేని యువతకు వీరు దుర్బుద్ధితో ..ఈ దుర్వ్య సనాన్ని అలవాటు చేసి డబ్బులు సంపాదించాలని పథకం వేసినారు.ఎవరైనా గంజాయి అమ్మడం కానీ, తాగడం కానీ చేస్తే అది నేరం. రామగుండం కమిషనరేట్ పరిధిలో కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎ%శీ%, శ్రీనివాస్ ఐపీఎస్. ఉత్తర్వుల మేరకు గంజాయి అమ్మడం తాగడం చేసే వారిపై ప్రత్యేకమైన దృష్టి సారించడం జరుగుతున్నది .గత నెల రోజులలో మంథని పి ఎస్. పరిధిలో నలుగురు వ్యక్తుల నుండి గంజాయి స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేశాము. కావున ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎం రమేష్, ఏసీపి గోదావరిఖని.

## వర్తక సంఘం తరపున నూతన ఎస్ఐ కి సన్మానం



మంగపేట జూన్ 24, (నిజం న్యూస్) మంగపేటమండలం కి నూతనంగా వచ్చిన ఎస్ఐ టివిఅర్ సూరి ని మండల వర్తక సంఘం తరపున కలిసి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు కోమరగిరి కేశవరావు, ఉపాధ్యక్షులు సిద్ధంశెట్టి వెంకటేశ్వర్లు, మన్నే మాలాద్రి, బొల్లాప్రసాద్, సయ్యద్ హుస్సేన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## మృతురాలు నడిగడ్డ శివాని 20 వ పుట్టినరోజు సందర్భంగా వందేమాతరం విద్యార్థులకు బ్రెడ్స్ పండ్ల పంపిణీ



తొర్రూరు జూన్ 24(నిజం న్యూస్) తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక వందేమాతరం ఫౌండేషన్ లో శివ యాదవ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలు నడిగడ్డ శివాని 20వ పుట్టినరోజు వేడుకలు వందేమాతరం ఫౌండేషన్ లో విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. సోమవారం ట్రస్టు వ్యవస్థాపకులు రజిత అధ్యక్షతన జరిగిన ఈ పుట్టినరోజు వేడుకలకు గౌరవ అధ్యక్షులు జలకం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య హాజరయ్యారు. అనంతరం వారు వందేమాతరం విద్యార్థులకు బ్రెడ్స్ పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు జలకం శ్రీనివాస్ మాట్లాడుతూ నడిగడ్డ శివాని, నడిగడ్డ యాదగిరి అకాల మరణం చెందిన సందర్భం గా వారి జ్ఞాపకార్థం శివ యాదవ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటుచేసి సంవత్సరం గడిచిందని అన్నారు. ట్రస్టు ను నెలకొల్పిన నాటి నుండి నేటి వరకు పేద విద్యార్థులకు అనాథలకు టాలెంటు ఉండి చదువుకునేందుకు ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు కూడ నోటుబుక్కులు పెన్నులు పెన్సిల్లు,దుప్పట్లు అందించి ఆదుకుంటున్నామని అన్నారు. అనంతరం శివ యాదవ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రజిత మాట్లాడుతూ శివ అంటే తన కూతురు అని యాదవ్ అంటే తన భర్త యాదగిరి అని తెలిపారు. తన బిడ్డ భర్త పేరు పెట్టుకొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి జ్ఞాపకార్థం వారి పేరు మీద శివ యాదవ్ మెమొరబుల్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించామని తెలిపారు. అంతేకాకుండా నా ప్రాణం ఉన్నంత వరకు నా బిడ్డ భర్త పేరు మీద ట్రస్ట్ ను కొనసాగిస్తూ పేద విద్యార్థులకు, అనాథలకు నాకు తోచిన నా శక్తి మేర ఆర్థిక, వస్తువు రూపేనా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## 24 గంటలలోపే దొంగ ను పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ పోలీసులు



### - టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24,( నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణం లోని రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న రున్వాల్ బన్సీలాల్ అనే వ్యాపారికి చెందిన శ్రీ అయ్యప్ప గోల్డ్ షాపు నందు పోయిన ఈ నెల 22వ తేదీన గుర్తు తెలియని దొంగలు షాపు పై కప్పు అయిన బెంగుళూరు పెంకును పగులగొట్టి పాపులో ఉన్న వెండి వస్తువులను దొంగిలించుకుపోయినారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిన్న దరఖాస్తు ఇవ్వగా, దానిపై మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ కేసు నమోదు చేసి, క్రైమ్ పార్టీ సిబ్బంది, నమ్మదగిన సమాచారం మేరకు మహబూబాబాద్ పట్టణంలో ఉన్న పాత నేరస్థులపై నిఘా పెట్టారు. ఈనేరాన్ని పాతనేరస్తుడైన చత్రి విజయ్ కుమార్ చేసినాడు అని అతను రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ఉన్నాడని నమ్మదగిన సమాచారం మేరకు ఆర్ పిఎఫ్,జిఆర్ పి వారి సహకారంతో సోమవారం ఉదయం పాత నేరస్తుడుఅయిన చత్రి విజయ్ కుమార్, వయస్సు: 29 సంవత్సరాలు. నివాసం: బుక్క బజార్ మహబూబాబాద్. విజయ్ కుమార్ చేతిలో వెండి వస్తువుల ప్లాస్టిక్ సంచితో రైల్వే స్టేషన్ కు అనుమానస్పదంగా పోతుండగా, అతనిని పట్టుకోవడం జరిగింది. అతని వద్ద ఉన్న వెండి వస్తువులను శ్రీ అయ్యప్ప గోల్డ్ షాపు లో నుండి దొంగిలించి, వాటిని వరంగల్ లో అమ్ముటకు తీసుకుపోతున్నట్లుగా పోలీస్ వారు గుర్తించడం జరిగింది. అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వెండివస్తువుల వివరములు.వెండి చిన్న, పెద్ద గిన్నెలు-33, వెండి దీపపు కుందులు చిన్నవి, పెద్దవి-10 వెండి గ్లాసులు చిన్నవి, పెద్దవి-15 చిన్న చెందాలు-3, వెండి ప్లేట్ లు-3 కుంకుమ వేసుకునే నాలుగు గిన్నెల సెట్ -2,పాత వెండి చిన్న చిన్న వస్తువులు (కచ్చ)మొత్తం వెండి వస్తువుల బరువు 1.906 కేజీలు, వాటి విలువ 1,70,000/-సదరు వ్యక్తి గతంలో కూడా మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాలలో పలుదొంగతనాలు చేసి, జైలుకు కూడా వెళ్ళాడు. మహబూబాబాద్ టౌన్ కేసులలో నేరం రుజువు కాబడి శిక్ష అనుభవించడం కూడా జరిగింది. సదరు నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, ఎస్ఐ బి విజయ్ కుమార్ వారి సిబ్బందిని, మహబూబాబాద్ ఆర్ పిఎఫ్, జిఆర్ పి పోలీస్ వారిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

## అధికారం ఉన్నప్పుడు అద్దె భవనాలు అధికారం పోయాక అభియోగాలు



కల్వకుర్తి కడ్తాల్ జూన్ 24 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల శంకుస్థాపన చేసి దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచిన విద్యార్థితుల భవిష్యత్తు గురించి ఆలోచన రానిది 10 రోజులలో పదవి ముగుస్తుందని రాజీనామాకు నా నాటకానికి తెరలేపి విద్యార్థితుల భవిష్యత్తులతో రాజకీయం చేస్తున్న కడ్తాల్ మండల జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మీకు గనక విద్యార్థుల భవిష్యత్తు పై చిత్తశుద్ధి ఉంటే గడిచిన 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కడ్తాల్ మండల కేంద్రంలో ఎందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయలేకపోయారు.కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఏర్పడి 8 సంవత్సరాలు అద్దె భవనాలలో గడుస్తున్న విద్యార్థుల భవిష్యత్తు ఆ రోజుల్లో గుర్తుకు రానిది బిఆర్ఎస్ పార్టీ అధికారం పోయాక ఇప్పుడు గుర్తుకొస్తున్నాయి.దాదాపు 2020 న కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ పాఠశాల శంకుస్థాపన చేసి 2024 వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పూర్తి చేయకుండా కపట ప్రేమను చూపిస్తున్నారు అని కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాంకుడవత్ రామచంద్రనాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కంబాలపల్లి రామకృష్ణ , మాజీ వార్డ్ నెంబర్ మంకీ శీను, అసంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మొహ్మద్ ఇమ్రాన్ బాబా, విజయ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోస్ రవి, రమేష్, శ్రీను, గండికోట మహేష్, శ్రీకాంత్, మహేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## పూర్తి అంగవైకల్యం ఉన్నా పెన్షన్ జాడే లేదు

**- నిలువ నీడ కూడాలేదు తన కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్ ను వేడుకున్న కోటగిరి సతీష్.**

**- గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించిన కోటగిరి సతీష్ కుటుంబ సభ్యులు.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కోటగిరి సతీష్ నాలుగు సంవత్సరాల క్రితం వృత్తిలో భాగంగా త్రాటి చెట్టు ఎక్కిదిగుతూ ప్రమాదవశాత్తు క్రిందపడి తన వెన్నముక విరిగి%శీ% ది. పలు అస్పత్రుల్లో చికిత్స తీసుకొని లక్షలాది రూపాయలు అప్పులు చేసి వైద్యానికి పెట్టినా మాములు స్థితికి రాలేక పోయాడు. మంచానికే పరిమితం అయ్యి అనంతరం ప్రభుత్వ వైద్యుల ద్వారా సధరం క్యాంపులో పరీక్షలు చేయించుకోగా డెబ్బై అయిదు శాతం అంగవైకల్యం నమోదు చేసి డాక్టర్లు ధ్రువీకరణ పత్రం ఇచ్చినా ఇప్పటివరకు వికలాంగుల ఫెన్షన్ అంద లేదు, ఉండటానికి ఇల్లులేక,భార్య కుమార్తె తో బిక్కుబిక్కుమంటూ చిన్న పూరిగుడిసెలో కాలం వెళ్ళదిస్తున్నాడు. ఈ విషయంపై నేడు జిల్లా కలెక్టరెట్ నందు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ కు తన కష్టాలపై వినతిపత్రం సమర్పించి ప్రభుత్వం తరపున తనను ఆదుకోవాలని, తనకు వికలాంగ పెన్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని,అలాగే మేచరాజు పల్లిలో తనకున్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ గృహం మంజూరీ చేయాలని,తనకు ట్రై సైకిల్ ఇప్పించాలని,తన భార్యకు గ్రామంలో ఏదైనా ప్రభుత్వ సంస్థలో పని కల్పించాలని వేడుకున్నట్లు దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే వికలాంగుల చైర్ ఇప్పించి, ప్రభుత్వం తరపున పథకాలలో తప్పకుండా అవకాశం కల్పిస్తామని,సదరు శాఖల అధికారులకు కూడా ఈ విషయంపై కోటగిరి సతీష్ కు న్యాయం అందేలా చర్యలకు సిఫారసుచేశారు.ఈమాదవశాత్తు త్రాటిచెట్టు పైనుండి పడి తీవ్ర అంగవైకల్యం పొంది సహాయంకోసం ఎదురుచూస్తున్న కోటగిరి సతీష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులతో కలసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టి బొమ్మ దహనం



మెట్ పల్లి జూన్ 24 (నిజం చెపుతా%శీ%) న్యూస్ జగిత్యాల జిల్లా : మెట్పల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మెట్పల్లి మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది, మెట్పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ గారు అవకాశం కల్పించి కార్యకర్తల కృషితో ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజా తీర్పును అవమాన పరిస్తూ పార్టీ మారడం దురదృష్టకరమైన సంఘటన, సత్తా ఉంటే రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి గెలవాలని సవాలు చేశారు, ఈ కార్యక్రమంలో మెట్పల్లి %వీూ% మారు సాయిరెడ్డి , మల్లాపూర్ మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్, దేవ మల్లయ్య , మాజీ సర్పంచ్ లు పీసు తిరుపతి , కాట శ్రీధర్ , ఆరెళ్ల రాజగౌడ్ , బద్దం శేఖర్, కోరెపు రవి , మాజీ ఎంపిటీసి నోముల గంగాధర్, నాయకులు గడ్డం రాంరెడ్డి , ముదాం నర్సింమ్లు , పుల్ల జగన్ , ముత్యాల నరేష్ , కౌన్సిలర్ బంగారు కల్ల కిషోర్ , డాకురి వెంకటేష్, కొన్లెపు శ్యామ్ ప్రసాద్ బర్ల అర్జున్, బైరి రవికుమార్ , నరేష్ నందా , మద్దెల నాగేంద్రబాబు , గొర్రె రంజిత్ , కోరెపు వెంకటేష్ , నల్ల భూమేష్ , బందెన రాజు , రోహిత్ మరియు బీ అర్ యస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.